

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 19 | జూలై | 2025 | పేజీలు : 18


# మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- మహిళా సంఘాలతో స్టీల్ బ్యాంకుల ఏర్పాటు
- ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- రాబోయే కాలంలో ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేస్తాం
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొన్నం



భీమదేవరపల్లి, జూలై 18 మేజర్ న్యూస్ సూర్య.... మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం భీమదేవరపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నారాయణగిరి నుంచి కొత్తకొండ వరకు రూ.4 కోట్లతో రోడ్డు వెడల్పు మిగతా 2లో..

## లోకల్ బాడీ ఎన్నికల నినాదం

# తిట్లు బూతులేనా

- ప్రజా సమస్యలను గాలికొదిలేసి తిట్లతోనే ఎన్నికలకు వెళతారా?
- ఏ ప్రభుత్వంవల్ల పంచాయతీలకు నిధులొచ్చి అభివృద్ధి జరిగిందో చర్చకు సిద్ధమా
- డేట్, టైం, గ్రామ పంచాయతీ మీరే డిసైడ్ చేయండి
- బహిరంగ చర్చకు బీజేపీ సిద్ధం
- 11 ఏళ్ల మోదీ పాలనలో గ్రామాలవారీగా కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చిద్దాం రండి
- స్థానిక ఎన్నికల్లో దగాపడ్డ మాజీ సర్పంచులే బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



జనగామ సూర్య ప్రతినిధి, జూలై 18, మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సమస్యలను, అభివృద్ధిని పక్కనపెట్టి పరస్పరం బూతులు తిట్టుకుంటూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జనగామలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల మిగతా 6లో..



## మహిళలకు అండగా

# ప్రజా ప్రభుత్వం

- ఉక్కు మహిళ ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొని ముందడుగు వేయాలి
- ప్రభుత్వం కల్పిస్తున్న అవ కాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- సరికొత్త ఆలోచనలతో వ్యాపారం చేసి అభివృద్ధి చెందాలి
- మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ : మంత్రి సీతక్క

చిట్యాల, జులై 18 మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందని రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ మిగతా 3లో..

## కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే

# ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



వరంగల్, జూలై 18, మేజర్ న్యూస్ సూర్య: కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం మిగతా 2లో..






# నేడు కాజీపేటకు రానున్న కేంద్ర మంత్రులు

3 లో



## మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వం లక్ష్యం



మొదటి పేజీ తరువాయి..

పనులకు శంకుస్థాపన చేశారు. ముల్కనూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించి స్థానిక నాయకులతో వ్యాయామం చేశారు. వన మహోత్సవంలో భాగంగా ముల్కనూర్ మోడల్ స్కూల్ లో మొక్కలను నాటారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి ముల్కనూర్ ఎస్బిఐ నుంచి కొత్తపల్లి వరకు రూ.1 కోటి 20 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం శ్రీ గార్డెన్ లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన -ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా సంఘాలతో స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భీమదేవరపల్లి మండలంలోని 44 మహిళా సంఘాలకు గాను 21 సంఘాలకు మొదటి దశలో స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలో మిగిలిన 23 మహిళా సంఘాలకు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. శుభకార్యాల్లో ప్లాస్టిక్ సామాగ్రిని తగ్గించి, స్టీల్ సామాగ్రిని ఎక్కువగా వాడాలని సూచించారు. 13 రకాల సామాగ్రితో 500,400,300 కిట్స్ ఉన్నాయన్నారు. మండలంలో ఎవరు అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకే ఈ ఆలోచన చేసినట్లు పేర్కొన్నారు. మొదటి దశలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి కావచ్చాయని, రెండవ దశలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు ఇస్తుందని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాబోయే కాలంలో ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. చివరగా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి చెక్కులు, స్టీల్ సామాన్ల కిట్లు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విద్యాలత, డి ఆర్ డి ఓ మేన శ్రీను, ఆర్డీవో రమేష్ రాథోడ్, హౌసింగ్ డీఈ సిద్ధార్థ్, ఎమ్మార్వో రాజేష్, ఎంపీడీవో వీరేశం తదితరులు పాల్గొన్నారు.




## కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే

# ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

వరంగల్ ఎల్బీనగర్ లోని ఏ వన్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం పురపాలికల్లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ముఖ్య అతిధిగా హాజరైనారు. మంత్రి కొండా సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజ కవర్గంలోని 100 మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూ రైన రూ. 2.41 కోట్ల వడ్డీలేని రుణాలు, 98 మహిళా స్వయం సహా యక సంఘాలకు మంజూరైన రూ.12.46 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కులు, 2690 లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబాలతో పాటుగా రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరు మీద అన్ని పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి ఇల్లాలే వెలుగని, ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు మహిళ లక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 10 లక్షలకు ఆరోగ్య శ్రీ పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందుతున్నాయన్నారు. ఉచిత బస్సు సౌకర్యం ద్వారా దేవాలయాలకు భక్తులు రావడం వల్ల దేవాదాయ శాఖకు రూ.176 కోట్ల ఆదాయం సమకూరిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని, ఇవే కాకుండా మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని మంచి ఆశయంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపులు నిర్వహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలు ఏర్పాటు ప్రభుత్వం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి ఆర్థిక లబ్ది కలిగించే పథకాలను కూడా అమలు చేస్తున్నామని మంత్రి అన్నారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేయాలనే సదుద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని శిల్పారామం లో వేల కోట్ల విలువ చేసే స్థలాన్ని తెలంగాణ మహిళలకు అప్పగించి మహిళా శక్తి బజారును ఏర్పాటు చేయించినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవాడి సొంతం అయ్యేలా కట్టిస్తున్నామని, ఉగాది నుండి సన్న బియ్యం పథకాన్ని దేశంలో ఎక్కడా లేనివిధంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపా. అర్హులు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు.ఒక్కొక్క ఇందిరా మహిళా శక్తిభవనాన్ని ఐదు కోట్ల రూపాయలతో ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం,



సంక్షేమం అభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్ళుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన విద్య అందించడంతోపాటు విద్యార్థులకు గతంలో ఉన్న స్కాలర్షిప్ బకాయిలు కూడా ప్రభుత్వం చెల్లిస్తూ పాఠశాల ప్రారంభమైన రోజే విద్యార్థులకు యూనిఫాములు టెక్స్ట్ నోట్బుక్కులు అందించడం జరిగిందన్నారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూబల్దియా పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి మహిళలను శిక్షణ ఇప్పించి వారికి టెక్స్టైల్ పార్క్ లో ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. బల్దియా ఆధ్వర్యంలో శిక్షణ పొంది ధూప నైవేద్యం అగర్బత్తుల తయారీ ద్వారా,ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం 17 రకాల వ్యాపారాలను గుర్తించి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇటుకల సప్లై చేసే కాంట్రాక్టులను కూడా పొదుపు సంఘ మహిళలకు కట్టబెడుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో కార్యచరణలు అమలు చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి కోసం ఆర్టీసీ అద్దె బస్సులు కుట్టుమిషన్లు, పెట్రోల్ పంపులు ఎంటర్ప్రైజెస్, పాడి గేదెలు ,పెరటి కోళ్లు, పౌల్ట్రీ మదర్ యూనిట్లు సంచార చేపల వ్యాపార కేంద్రాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ధాన్యం కొనుగోలు కేంద్రాల స్థాపన వంటి అనేక సేవలను జిల్లాలో మహిళా సంఘాల ద్వారా అందజేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు విద్యార్థులచే ప్రదర్శించిన నృత్య రూపకాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి . మహిళ సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన వివిధ రకాల చేనేత ఉత్పత్తులు, తిను బండారాలు తదితర స్టాల్స్ లను మంత్రి, మేయర్, కలెక్టర్ సందర్శించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి ,ఏసిపి శుభం, డిసిఎస్ ఓ కిష్టయ్య, ఆదనపు కమిషనర్ జోనా, కార్పొరేటర్లు మహమ్మద్ ఫుర్ఖాన్, కావేటి కవిత, పల్లం పద్మ ,గుండు చందన, పూర్ణచందర్, మరుపల్ల రవి, చింతాకుల అనిల్ కుమార్, భోగి సువర్ణ పోశాల పద్మ , ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రమేష్, సంభందిత శాఖల అధికారులు, మెప్మా రజిత, టీఎం సి రమేష్, తదితరులు పాల్గొన్నారు.





# మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**నియోజకవర్గంలో మహిళా సంఘాలకు ఆరు బస్సుల నిర్వహణ**

**నైన్‌పాక లో 4 ఎకరాలలో సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు**

మొదటి పేజీ తరువాయి..

లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ఫ్ అధ్వర్యంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మహిళలు సరికొత్త ఆలోచనలతో నూతన వ్యాపారాలు చేపట్టి అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళలు తమ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవాలని ఆ ఆలోచనలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలకు పొదుపు సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని, ప్రతి ఒక్కరు మహిళా సంఘాలలో సభ్యులుగా ఉండాలని తెలిపారు. మహిళలు లేకుంటే సమాజం లేదని, ఆనాటి తరం ఉక్కు మహిళా ఇందిరమ్మ పాకిస్థాన్ ను గజ గజ వణికించిందని స్పష్టం చేసారు. ఇందిరమ్మ మహిళా సంఘంలో సభ్యులుగా వుండడం వల్ల వడ్డీ లేకుండానే బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పేదరికం వుండొద్దు అంటే మహిళాల చేతిలో ఎప్పుడూ డబ్బులు ఉండాలని భావించిన ప్రభుత్వం రాష్ట్ర రాజధాని శిల్పా రామంలో రూ. 300 కోట్లతో నిర్మించిన స్టాల్ లో మహిళలు



తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కట్టు కోవడానికి డబ్బులు ఇచ్చి ఆ ఇంటికి ఓనర్ ను మహిళను చేస్తున్నామని అన్నారు. సంఘంలో సభ్యులుగా ఉన్న మహిళ మరణిస్తే రుణ మాఫీ తో పాటు బీమా సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. 60 ఏళ్లు దాటిన మహిళల ను కూడా సంఘంలో సభ్యులుగా చేర్పిస్తున్నామని, తల్లి దండ్రులు లేని 16 సంవత్సరాలు నిండిన యువతులను సంఘంలో చేర్చుతున్నామని తెలిపారు. అమ్మ చేతి వంటకు కేరాఫ్ అడ్రస్ ఇందిర మహిళా శక్తి అని, అందుకే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించామని తెలిపారు. గోదాంలు, మిల్లులు, పెట్రోల్ బంకులు, కోళ్ల ఫామ్ లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సోలార్ విద్యుత్తు, ఆర్టీసీ బస్సులు ఇలా అనేక రకాల వ్యాపార సదుపాయాలు మహిళా సంఘాలకు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల కోట్ల రుణాలు ఇచ్చామని, క్రమశిక్షణతో తిరిగి చెల్లింపు చేశారని అలాంటి సంఘాలకు వడ్డీ మాఫీ చేసి తిరిగి చెల్లిస్తున్నామని తెలిపారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా మహిళలు సంతోషంగా ఉండాలని, మహిళ సంతోషంగా ఉంటేనే ఆ కుటుంబం క్షేమంగా ఉంటుందని, పిలల్లను బాగా చదిస్తారని వివరించారు. మహిళా సంఘాల ద్వారా ప్రతి నెలా ఒక్కో బస్సుకు 70 వేల రూపాయలు ఆర్టీసీ చెల్లి స్తున్నట్లు తెలిపారు. అన్ని మండలాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి మహిళా సంఘాల పేరున పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల పేరున మూడు సోలార్ విద్యుత్ ప్లాంటులు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. మహిళ సంఘాల ద్వారా దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తో పాటు ఆరోగ్య శ్రీని 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. మిగులు రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పులు పాలు చేసినా, చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూ సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇసుక దందాకు చెక్ పెట్టామని, ప్రజలకు సులభంగా ఇసుక లభ్యమయ్యేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.100 కోట్లుతో దెబ్బ తిన్న రహదారులు మరమ్మతులు చేశామని, రూ. 5.50 కోట్లతో జిల్లా సమాఖ్య భవన నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు ద్వారా పాఠశాలల్లో సౌకర్యాల కల్పన పనులు, విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టు పనులు, 6 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు, మొబైల్ చేపల విక్రయ వాహనం, చెల్పూర్ లో మిల్లెట్ యూనిట్ వంటి మహిళా సాధికారతకు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత మేరకు మహిళలకు పథకాలు వర్తింప



చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సెర్ఫ్ డైరెక్టర్ రజని, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, మండల ప్రత్యేక అధికారి వాలియా నాయక్, ఆర్డిఓ రవి, మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీదేవి, కళ్యాణి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, సింగిలో విండో చైర్మన్లు, ఎంపిడిఓ జయశ్రీ, తహశ్రీల్దార్ ఇమామ్ బాబా షేక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా మండల నాయకులు ముఖిరాల మధు వంశీకృష్ణ, పులి తిరుపతి రెడ్డి, చిలుకల రాయకొమురు, దొడ్డి కిష్టయ్య, మూల శంకర్ గౌడ్,ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సింగారపు కుమార్



నెల్లికుదురు జులై18 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోనిమండల ప్రజా పరిషత్ డెవలప్మెంట్ అధికారిగా సింగారపుకుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఖమ్మం రూరల్ లోఎంపీడీవోగా విధులు నిర్వహించినట్లు తెలిపారు.మండలంలోని అభివృద్ధి పనులు సానుకూలంగా జరిగేలా,అభివృద్ధి పనులలో బాధ్యతాయుతంగా ప్రజలు నిర్వహిస్తానని అన్నారు.

## నేడు కాజీపేటకు రానున్న కేంద్ర మంత్రులు

హనుమకొండ, ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ సూర్య, కాజీపేట అయోధ్య పురం లో నిర్మాణం అవుతున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సందర్శనకు శనివారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్, బొగ్గు కన్నుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిలు రానున్నారు. ఫ్యాక్టరీ సందర్శించి నిర్మాణ పురోగతిని పరిశీలించనున్నారు వీరితోపాటు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ్ మంత్రులతో కలిసి రానున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలి

**వివిధ దశల్లో ఉన్న ఇండ్ల నిర్మాణాలను క్యాప్చరింగ్ చేయడంతో పాటు అప్ డేట్ చేయాలి**

**రేషన్ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి**

**వన మహోత్సవం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 18, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, వనమహోత్సవంపై జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, రేషన్ కార్డుల వెరిఫికేషన్, వన మహోత్సవ కార్యక్రమాల పురోగతి గురించి సంబంధిత శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల వివిధ దశలకు బిల్లుల చెల్లింపునకు ఆధారంగా ఉండేందుకు ఫోటో క్యాప్చర్ చేయాలని, ఆయా నిర్మాణ దశలకు సంబంధించి లబ్ధిదారుల వివరాలను పీఎం ఆవాస్ యోజన యాప్ లో అప్ డేట్ చేయాలన్నారు. అప్ డేట్ చేయడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను అధికారులు త్వరగా వెరిఫికేషన్



ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వన మహోత్సవం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. మండలాల పరిధిలో నిర్దేశిత లక్ష్యాన్ని చేరనట్లయితే జిల్లా అధికారులు పర్యవేక్షణ చేసి లక్ష్యాన్ని చేరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా సామాజిక ఇంకుడు గుంతలు త్వరగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఈజీఎస్ పనులను సంబంధించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసు కున్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో విద్యాలత, జిల్లా అదనపు డీఆర్డీవో శ్రీనివాసరావు, గృహ నిర్మాణశాఖ అధికారి సిద్ధార్థ నాయక్, సివిల్ సప్లై అధికారి మహేందర్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# పచ్చని తెలంగాణే లక్ష్యంగా వన మహోత్సవం

**మొక్కలతోనే మానవుడికి ప్రాణవాయువు**

**వరంగల్ ను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుదాం**

**రాష్ట్ర అటవీ,పర్యావరణ,**

**దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**వనమహోత్సవంలో భాగంగా శంభునిపేట ఉన్నత**

**పాఠశాలలో మొక్కలు నాటిన మంత్రి కొండా సురేఖ**





వరంగల్ జులై 18 మేజర్ న్యూస్ (సూర్య) మానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కలను పెంచే బాధ్యత మనమందరం తీసుకుందామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖఅన్నారు.శుక్రవారం వరంగల్ శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాలల ప్రాంగణంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ,నగర మేయర్ గుండు సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఏసీపీ శుభం,అదనపు కలెక్టర్ సంధ్యారాణి,కార్పొరేటర్ పోశాల పద్మ లతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మాజి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 1951 సం.లో వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారని, అప్పటినుండి ప్రతి సంవత్సరం జూలై మాసంలో వనమహోత్సవం నిర్వహిస్తూ గత సంవత్సరం 75 వసంతాలు పూర్తి చేసుకున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటడమే ప్రతిష్టాత్మక వన మహోత్సవ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల పౌరులకు తల్లి పేరు మీద ఒక మొక్క నాటాలని చేసిన విజ్ఞప్తిని ప్రతిధ్వనిస్తూ మంత్రి అన్నారు. ముఖ్యంగా తల్లులు తమ పిల్లల పేర్ల మీద కూడా చెట్లు నాటాలని మంత్రి కోరారు. మనం మన సొంత పిల్లల మాదిరిగానే చెట్లను పెంచితే తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆకుపచ్చ తెలంగాణ అవుతుందన్నారు. మనం మొక్కలను జాగ్రత్తగా చూసుకుంటే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని తెలిపారు.గత సంవత్సరం 95% మొక్కలు నాటడం జరిగిందని, ఈ సంవత్సరం వన మహోత్సవంలో సంబంధిత శాఖల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా 100% మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలను నాటి గిరిజనులకు ఉపాధి కల్పించే దిశగా ప్రణాళికలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.చెట్లను నరకడం వల్ల గ్లోబల్ వార్మింగ్ ఏర్పడుతుందని, సమయానికి వర్షాలు కురవని, అనధారికంగా చెట్లను నరకడం క్షమించదగని నేరమని మంత్రి అన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల భయంకరమైన క్యాన్సర్ వంటి వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు విద్యార్థి దశ నుండే ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించాలన్నారు.పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించుటకు జిల్లా యంత్రాంగం, బల్దియా ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించుటకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఏ కార్యక్రమమైనా ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతుందని, బల్దియా ఆధ్వర్యంలో నాటుతున్న మొక్కలను పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందని మేయర్ తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి, మేయర్,కలెక్టర్,అధికారులు ప్రజలు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కల నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, శాఖ అధికారి అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, కార్పొరేటర్ పోశాల పద్మ, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,హార్టికల్చర్ అధికారులు రమేష్,లక్ష్మారెడ్డి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శారదాబాయి,ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రకాష్ గౌడ్,యువ టూరిజం అండ్ క్లబ్ ఫర్ మిషన్ లైఫ్ ఇంచార్జి జె.లకుపతి,సంబంధ శాఖల అధికారులు,అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు పరశురాములు,పాఠశాల,కళాశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల జోలికి వస్తే ఊరుకోము

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అడ్డు వస్తే సహించేది లేదు**

**-ఫారెస్ట్ అధికారులు ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలి**

**-తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్**

కన్నాయిగూడెం, జులై 18(మేజర్ న్యూస్ సూర్య ): దశాబ్దాల కాలంగా స్థిర నివాసం ఉంటున్న ఆదివాసీ గిరిజనులు ఇతర పేదలకు ప్రభుత్వం కల్పించిన ఇందిరమ్మ ఇల్లు నిర్మించవద్దంటూ ఫారెస్టు అధికారులు నోటీసు లు ఇవ్వడం దుర్మార్గం అని, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం కన్నాయిగూడెం మండల కార్యదర్శి కోరం చిరంజీవి అన్నారు. శుక్రవారం ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం చేపట్టొద్దు అని పారెస్ట్ అధికారులు ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని,వారికీ ఇళ్ల నిర్మాణం లో ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని కోరుతూ మండల తహసీల్దార్ సర్వర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్ )మండల కార్యదర్శి కోరం చిరంజీవి మాట్లాడుతూ కన్నాయిగూడెం మండలంలో వారి గ్రామాలలో నివాసం వుంటున్న ఆదివాసి గిరిజనులు, ఇతర పేదలు వారు సొంతంగా పక్కా ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో జీవనం కొనసాగిస్తున్నారు. అటువంటి వారికి ప్రభుత్వం సహకారం అందించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తే, వాటిని నిర్మించకుండా ఫారెస్ట్ అధికారులు నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు,ఫారెస్ట్ అధికారులు ఆర్ఓఎఫ్ఆర్ చట్టం 2006 రూల్ (16 ) గురించి తెలుసుకోవాలని సూచించారు.ఇదే ప్రాంతాలలో డబ్బున్న ఆసా ములు బహులంతస్తులు నిర్మిస్తుంటే అప్పుడు ఫారెస్ట్ అధికారులకు బహులాం తస్తులు కనిపించలేదా, పేదల ఇల్లు కట్టుకుంటే చట్టాలు ఇప్పుడు గుర్తుకొస్తున్నాయని అన్నారు. అక్రమ బహుళ అంతస్తుదారులకి నోటీసులు ఇవ్వకుండా, పెద్దోడికి ఒక న్యాయం, పేదోడికి ఒక న్యాయమా అని ప్రశ్నించారు.వెంటనే ఫారెస్ట్ శాఖ అధికారులు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలకు ఎటువంటి ఆటంకం కలిగించకూడదని, నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలంతా సమీకరించి ఫారెస్ట్ అధికారుల మోసాలను బట్టబయలు చేస్తూ ఫారెస్ట్ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు.

# భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా చూసుకుందాం

**వర్షపు నీటిని ఒడిసి పడతాం**

**భూగర్భ జలాలను పెంపొందించుకుందాం**

**ఇంకుడు గుంతను నిర్మిద్దాం**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**రఘునాథ పల్లి పోలీస్ స్టేషన్ లో**

**ఇంకుడు గుంతను నిర్మించిన కలెక్టర్ డీసీపీ**



రఘునాథపల్లి, జూలై 18, మేజర్ న్యూస్ సూర్య: భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చూసుకుందామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం మన జిల్లా మన నీరు లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ లో చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఇంకుడు గుంత నిర్మాణం



చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ భూగర్భ జలాల పరిరక్షణ అనేది ఒక సామజిక బాధ్యత అన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు, భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు విరివిగా నిర్మించు కోవాలన్నారు . గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా పర్యావరణంలో మార్పులు వస్తుంటాయాని అన్నారు. భూగర్భ జల మట్టం ప్రమాద స్థాయికి చేరక ముందే మేల్కొని భూగార్భ జల మట్టాన్ని పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకుఇంకుడు గుంతలుఒక మార్గమని, ఈ కార్యక్రమాన్ని వ్యక్తి గతంగా, సామాజిక పరంగా భారీ ఎత్తున చేపట్ట గలిగితే భవిష్యత్ తరాలకు కలుషితం లేని నీరు, స్వచ్ఛమైన నీరును అందించ గలుగుతామన్నారు. మన జిల్లా మన నీరులో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు మొదలగు వాటిలో ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఇదే విధంగా ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత ఉండేలా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. అనంతరం డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి వన మహోత్సవం లో భాగంగా కలెక్టర్ మొక్కలను నాటారు కార్యక్రమం లో రఘునాథ్ పల్లి సి ఐ, ఎస్ ఐ, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రభుత్వం లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మహిళలకు పెద్దపీట

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జూలై 18, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా పాలన ప్రభుత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో మహిళలకు పెద్ద పీట వేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట నియోజకవర్గంలోని సిటిజన్ క్లబ్ లో ఇందిర మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి , జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమా రాణి లు పాల్గొని ఇందిర మహిళా శక్తి సంబరాలలో స్వయం సహాయక సంఘాలకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డివడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ చెక్కులు, రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూప్రజా పాలన ప్రభుత్వంలో మహిళలు మహారాణులు గా ఎదిగేందుకు మహిళలకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సాహం కల్పించి ఆర్థికంగా బలోపేతం అయ్యేటట్లు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం వివిధ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. త్వరలోనే నర్సంపేట పట్టణ కేంద్రంలో మహిళల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండల మహిళా సమాఖ్యలకు అందించిన ఆర్టీసీ బస్సుల నియోజక వర్గం పరిధిలో ఆరు మండలాల మహిళా సమాఖ్యలకు ప్రతీ నెల రూ.70 వేల ఆదాయం వస్తుందని అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో మొదటి విడతలో నూతన రేషన్ కార్డుల పంపిణీ 2064కి గాను మెంబర్ ఆడిషన్స్ చేసిన 10,209 మొత్తం రేషన్ కార్డులు 12,273 పంపిణీ చేయడం జరిగిందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. నియోజక పరిధిలోని 6 మండలంలో స్వయం సహాయక సంఘాలకు సంస్థాగత నిర్మాణాలకు సమైక్యల ద్వారా 6968 స్వయం సహాయక సంఘాల ద్వారా 73,969 మంది సభ్యులను ఏర్పాటు చేయడం జరిగిందని, 5,045 అర్హత కలిగిన సంఘాలకు 20 కోట్ల 28 లక్షల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా 1298 సంఘాలకు 90 కోట్లు ,శ్రీనిధి ద్వారా 1151 సంఘాలకు 14.52 కోట్లు,రుణ భీమా 41 మంది మహిళా సభ్యులకు 37.94 లక్షల రుణ భీమా, ప్రమాద భీమా ద్వారా 6 గురికి





60 లక్షల భీమా నగదును వారి నామిని ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. దాన్యం కొనుగోలు కేంద్రాలు, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్, ఎంటర్ప్రైజెస్ మహిళా శక్తి క్యాంటీన్లు, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్ లైట్, మిల్క్ పార్లర్, గ్రామస్థాయి కొనుగోలు కేంద్రాలు, పెరటి కోళ్ల పెంపకం, మదర్ యూనిట్స్, పీఎం ఎఫ్ఎంఈ సబ్సిడీ పై 49 మైక్రో లెవెల్ ఆహార ప్రాసెసింగ్ యూనిట్లకు దాదాపు ఒక కోటి 18 లక్షల,57 వేల రూపాయలను సబ్సిడీ ద్వారా వారి ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిర మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించి ప్రస్తుతం సాధించిన విజయాలపై మనం ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్ ఇంద్ర మహిళ శక్తి క్యాంటీన్లు తదితర అభివృద్ధి పథకాల్లో మహిళలకు అవకాశం కల్పిస్తూ ఆర్థిక అభివృద్ధి సాధించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం లో పెట్రోల్ బంకులు గోదాములు, కిశోర బాలికలను స్వయం సహాయక సభ్యులకు అలాట్ చేయడం జరుగుతుందని అన్నారు. మహిళలు సాధించలేనిది ఏమి లేదని ' స్వర్గం అన్నది ఎక్కడ ఉన్న ...నెల పైకి దించుదాం ! అన్నట్లు మహిళలు ఎక్కడ అభివృద్ధి చెందితే అక్కడ కుటుంబం ,గ్రామం,మండలం, మొత్తానికి జిల్లా అభివృద్ధిలోకి వస్తుందని అన్నారు.ప్రభుత్వ పథకాల అభివృద్ధికి మీరు చేసే కృషి వచ్చే సంవత్సరానికి పునరంకితం అవ్వాలన్నారు. కార్యక్రమంలో సంబంధిత మండలాల తహసిల్దార్లు, అడిషనల్ డి ఆర్ డి ఓ రేణుక, డీఎస్ఓ కిష్టయ్య, మార్కెట్ చైర్మెన్లు పాలాయి శ్రీనివాస్, హరీష్ రెడ్డి, వైస్ ఛైర్మెను హరిబాబు తదితరులు పాల్గొన్నారు.





## భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా కోట రాజబాబు



మహాదేవపూర్ , జూలై 18, మేజర్ సూర్య న్యూస్: భూ పాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా మహాదేవపూర్ మండలానికి చెందిన కోట రాజబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ యోగితరాన ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ లోని సచివాలయంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకున్నారు. రాజబాబు కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో సేవలందించారు. మహదేవపూర్ సర్పంచ్ గా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా సేవలు అందించారు. దీంతో ప్రముఖులు, కార్యకర్తలు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోట రాజబాబు మాట్లాడుతూ గ్రంథాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన నియమాకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు, తోటి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. కార్యక్రమంలో కొట్టే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# వినూత్న కార్యక్రమాలతో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### సుడిగాలి పర్యటనలో ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

నెల్లికుదురుజులై 18 మేజర్ న్యూస్(సూర్య) భవిష్యత్తులో విద్యార్థులు సన్మార్గం లో నడవాలంటే ఇప్పటి నుండేనాణ్యమైన విద్యతో పాటుక్రమశిక్షణ అలవర్చాలిఅని జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ అద్విత్ కుమార్ సింగ్ సుడిగాలి పర్యటనలో భాగంగా మండలకేంద్రంలో కేజీబీవీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిసరాలను,రికార్డులను పరిశీలించి విద్యార్థినీ, విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలు ఫలితాలు, విద్య బోధనలపై పరిశీలన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ2025 –2026 విద్యా సంవత్సరంలో ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా,ఐఐఖీ-ౡఉఉఖీ శిక్షణ తరగతులు,సైకిల్ పార్ట్ టెస్టులు, న్యూమెనూ వినూత్నకార్యక్రమాలతో విద్యార్థుల బోధన అభ్యసన కోసం ఐఉ్కట ని ఉపయోగించడం ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యం గణనీయంగా అభివృద్ధి చెందుతుందని ప్రతి కేజీబీవీ కి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం ద్వారా ఆన్లైన్ పాఠాలు వినిపించడం జరుగుతుందన్నారు. ప్రతి కేజీబీవీ లో ఉన్నటువంటి రిపేర్లను సరి చేయడం కోసం సివిల్ వర్క్స్ వేగవంతంగా జరుగుతున్నాయని, సివిల్ వర్క్స్ ద్వారా అన్ని కేజీబీవీ లలో అవసరమైన విద్యుత్తు పరికరాలతో పాటు శానిటేషన్ రిపేరు చేయడం జరుగుతుందని,



వంటశాలలకు అవసరమైనటువంటి అన్ని రకాల సౌకర్యాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు, విద్యార్థులు శారీరక వ్యాయామం చేయడానికి అవసర మైనటువంటి స్పోరట్స్ మెటీరియల్ అధునాతనమైనటువంటి డ్యూయల్ డెస్కులు సమకూర్చడంతో ఈ వసతులన్నీ సద్వినియోగం చేసుకుంటూ గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో కేజీబీవీలు ఖిఖిఇ ఫలితాలలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచాయి ఈ సంవత్సరం కూడా ప్రథమ స్థానంలో రావడం కోసం ప్రారంభం నుంచే బోధనా అభ్యసన ప్రక్రియలు వినూత్న కార్యక్రమాలను సమర్థవంతంగా వినియోగించడం



జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా కె.జి.బి.వి, ఉన్నత పాఠశాలను సందర్శించి స్టోర్ గదిని, సరకుల నిల్వను ప్రత్యేకంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థుల యొక్క విద్యా సామర్థ్యాలను పరీక్షించి,వంటశాలను పరిశీలించి పరిశుభ్రమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాన్నిసందర్శించి అక్కడి భోదనను పరిశీలించి, నూతన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు, అనంతరం పి.హెచ్.సి సందర్శించి రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాదులకు తగిన అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని, పేషెంట్ లకు అవ సరమయ్యే ల్యాబ్ టెస్టులను చేయించాలని, నిత్యంవైద్యులు అందుబాటులో ఉండిప్రజలకు వైద్యం అందించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వైద్య క్యాంపుల వారీగా వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరి వైద్య రిపోర్టులను సిద్ధం చేయాలని సూచిం చారు,ఆరోగ్య కేంద్రంలో డెలివరీకేసులనుపెంచాలనిసూచించారు.ఈ కార్యక్ర మంలో తహసిల్ చందానరేష్,ఎంపీ ఓ పద్మ,హెచ్ఎం.జీవన్ కుమార్, ప్రాథమికఆరోగ్యకేంద్ర వైద్యులుశారద, చైతన్య,సిబ్బందిసబ్ అడినేటర్ మగ్దుల్ తదితరులు పాల్గోన్నారు.

# లోకల్ బాడీ ఎన్నికల నినాదం తిట్లు బూతులేనా

**కిషన్ రెడ్డి ఫోన్ ను కూడా బీఆర్ఎస్ ట్యాపింగ్ చేసింది**

**బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించాల్సిందే**

**42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకు అందించాల్సిందే**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**స్థానిక ఎన్నికలపై బీజేపీ జిల్లా నేతలకు దిశానిర్దేశం**



మొదటి పేజీ తరువాయి..

అభివృద్ధిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు సవాల్ విసిరారు. ''నేను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలకు సవాల్ చేస్తున్నా గ్రామ పంచాయతీల్లో ఎవరివల్ల నిధులు వస్తున్నాయి,ఎవరి వల్ల పంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయో చర్చకు సిద్ధమా? మీరే ఏ గ్రామమైనా ఫిక్స్ చేయండి. డేట్, టైం కూడా మీరే డిసైడ్ చేయండి. మేం అక్కడికి వస్తామని తెలిపారు. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో, కాంగ్రెస్ 19 నెలల పాలనలో ఆ గ్రామంలో ఇంత అభివృద్ధి జరిగింది, ఎన్ని నిధులు వచ్చాయి, అట్లాగే నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలనలో కేంద్రం ఆ గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చిందో బహిరంగంగా చర్చిద్దాం దమ్ముంటే రెండు పార్టీలు నా సవాల్ ను స్వీకరించి చర్చకు రావాలి''అని సవాల్ విసిరారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా పోటీ చేసి గెలిచేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎందుకంటే గ్రామాల్లో అభివృద్ధి నిధులు ఇస్తోంది కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. మేం అభివృద్ధి మంత్రంగా స్థానిక సంస్థల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు వాస్తవాలు వివరిస్తున్నామన్నారు. కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మాత్రం ప్రజా సమస్యలను, అభివృద్ధిని పక్కనపెట్టి పరస్పర తిట్లు తిట్టుకుంటూ ఎన్నికల్లోకి వెళ్లాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ సర్వనాశనమైంది. ప్రజలు ఇంకా బీఆర్ఎస్ ను తిడుతున్నారు. 6 గ్యారంటీల పేరుతో 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 19 నెలల పాలనలో హామీల అమలులో ఘోరంగా విఫలమైందన్నారు. అతి తక్కువ కాలంలో ప్రజల ఆదరణను కోల్పోయిన ఏకైక పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ. అందుకే ప్రజలు నిలదీస్తున్నారని తెలిపారు. మహిళలకు నెల నెలా రూ.2500లు ఇస్తానన్న హామీ ఏమైంది, తులం బంగారం, స్కూటీ ఏమైంది, రూ.4వేల నిరుద్యోగ భృతి ఏమైంది, వృద్ధులకు రూ.4 వేల ఆసరా పెన్షన్ హామీ ఏమైంది, 2 లక్షల ఉద్యోగాలు ఏమైనయ్, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగాలకు అమలు చేస్తానన్న పీఆర్సీ ఏమైంది,ప్రజలు ఎక్కడికి వెళ్లినా ఇవే అడుగుతున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మా బ్రాండ్ అంబాసిడర్లు మాజీ సర్పంచులే అన్నారు. ఎందుకంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో పనులు చేసి బిల్లులు రాక అప్పులపాలై బిచ్చమెత్తుకుంటున్నరు.ఆత్మహత్యల పాలవుతున్నారు. వాళ్లంతా ఈరోజు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. ఆయా మాజీ సర్పంచులు సొంత పనులు చేసుకోలేదు. గ్రామాల్లో అభివృద్ధి పనులకే సొంత డబ్బులు ఖర్చు చేశారు. గ్రామాల్లో జరిగే అంతో ఇంతో అభివృద్ధి జరుగుతుందంటే కేంద్రం ఇస్తున్న నిధులతోనే సాధ్యమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ సిబ్బందికి కూడా జీతాలివ్వలేని దుస్థితిలో ఉందని తెలిపారు. తట్టెడు మొరం తీయలేని పరిస్థితి నెలకొందన్నారు. గ్రామాల్లో పాలన పూర్తిగా కుంటుపడిపోయి అనాథలా మారిందని, బీఆర్ఎస్ ను మించిన దరిద్రపు పాలన కాంగ్రెస్ కొనసాగిస్తుందని తెలిపారు. అందుకే స్థానిక సంస్థల్లో బీజేపీని గెలిపిస్తేనే కేంద్ర నిధులు సక్రమంగా వస్తాయని, గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు. అంతా బీజేపీవైపు చూస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గెలుపు బీజేపీదే అన్నారు. తెలంగాణ ప్రజల దశాబ్దాల నాటి కల కాజీపేట రైల్వే మ్యానుఫాక్చరింగ్ యూనిట్. ఈ కలను నరేంద్ర మోదీ ప్రభుత్వం సాకారం చేయబోతోంది. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ నేడు కాజీపేట రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ (కోచ్ ఫ్యాక్టరీ) పనులను పర్యవేక్షించడానికి తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. 521 కోట్ల రూపాయలతో వ్యయంతో 'కాజీపేట రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్' నిర్మాణం మొదలైంది. వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలకు పరిశ్రమల రాకను ఇది ఊతమిస్తుంది. తెలంగాణకు మోదీ ప్రభుత్వం ఇచ్చే మరో అభివృద్ధి కానుక అని అన్నారు. వాస్తవానికి ఈ ఫ్యాక్టరీని కేంద్రం 2014లోనే ప్రకటించింది. కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం భూములు ఇవ్వకుండా నాలుగేళ్లు ఆలస్యం చేసిందని, కేంద్రం నిధులు ఇచ్చినా గత ప్రభుత్వం అనుమతులు ఇవ్వకుండా అభివృద్ధికి అడ్డుపడిందని తెలిపారు. ఇప్పటికైనా పనులు మొదలయ్యాయి. 2026 మార్చి నుంచి పూర్తి స్థాయిలో ఉత్పత్తి ప్రారంభం కాబోతోంది. మొదట 600 కోచ్లు, తర్వాత ఏడాదికి 2,400 కోచ్ల నిర్మాణం లక్ష్యంగా పనులు కొనసాగుతాయని తెలిపారు. ఫ్యాక్టరీ ద్వారా వేలాది శాశ్వత, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగాలు లభిస్తాయన్నారు. వరంగల్, హన్మకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లాల్లో చిన్న పరిశ్రమలకు ఇది మూలాధారం కానుంది. పరిసర ప్రాంతాల్లో హోటళ్లు, ట్రాన్స్పోర్ట్, మెటీరియల్ స్టఫ్, స్కిల్ ట్రైనింగ్, మార్కెట్లు ఎదుగుతాయని ఇది కేవలం ఫ్యాక్టరీ కాదు ఇది ఒక నూతన ఆర్థిక దిశకు మూలం అన్నారు. కాజీపేట ఫ్యాక్టరీ మోదీ అభివృద్ధి శైలికి బ్రాండ్ అంబాసిడర్ అని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే. కాళేశ్వరం, డ్రగ్స్, విద్యుత్ కొనుగోళ్లు, ఫాంహౌజ్, ఫార్ములా ఈరేస్, చేపల, గొర్రెల స్కాంలు జరిగాయని, ఆధారాలున్నాయని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. ఎందుకంటే రెండు పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం నడుస్తుందని తెలిపారు. కిషన్ రెడ్డి ఫోన్ ను కూడా ట్యాప్ చేశారు. ఆయనెట్లా కేసీఆర్ ను కాపాడుతారని ప్రశ్నించారు. కేసీఆర్ లాంటి ఛండాలమైన వ్యక్తిని నేనెక్కడా చూడలేదు. భార్యాభర్తలు బెడ్రూంలో మాట్లాడుకునే మాటలను కూడా ట్యాప్ చేశారు. నా ఫోన్ ను, నా పీఏ, పీఆర్వో, డ్రైవర్ ఫోన్లను ట్యాప్ చేశారు. ఆఖరికి ఇంట్లో పనిచేసే వాళ్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. సిగ్గు లేకుండా ఇంకా సమర్థించు కుంటున్నారు. నాకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా అనుమానం వస్తుందని పేర్కొన్నారు. నవోదయ, సైనిక స్కూళ్లు, కేంద్రీయ, ఏకలవ్య స్కూళ్ల ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి కచ్చితంగా ప్రతిపాదనలు పంపాలి. ఆ ప్రతిపాదనలను పరిశీలించిన తరువాతే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందే తప్ప నేరుగా కేంద్రమే ఆయా పాఠశాలలను ఏర్పాటు చేసి నిధులను మంజూరు చేసే అవకాశమే లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో బీజేపీ స్టాండ్ వెరీ క్లియర్ అని పూర్తిగా బీసీ బిడ్డలకే 42 శాతం అందించాలని డిమాండ్ చేశారు. ఆ పనిచేస్తే కేంద్రాన్ని ఒప్పించి బిల్లును ఆమోదింపజేసే బాధ్యత మేం తీసుకుంటామన్నారు. కానీ కాంగ్రెస్ ఏం చేస్తోంది... బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెబుతూ అందులో 10 శాతం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తోంది. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లవల్ల ముస్లింలు లబ్ది పొందుతున్నారు. ఇంకా 10 శాతం రిజర్వేషన్లు వాళ్లకు కల్పిస్తే ఈ రాష్ట్రంలోని ముస్లింలందరికీ నూటికి నూరు శాతం రిజర్వేషన్లు అందుతాయి అన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. 51 శాతం జనాభా ఉన్న బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలవుతాయి. అందులోనూ ఇప్పటికే మోదీ ప్రభుత్వం 27 శాతం రిజర్వేషన్లను బీసీలకు అందిస్తోంది కదా? మరి కాంగ్రెస్ ఒరగబెట్టిందేమిటి? అందుకే బీసీ జాబితాలో ముస్లింలు చేర్చితే ఒప్పుకునే ప్రసక్తే లేదన్నారు. సమావేశంలో బిజెపి నేతలు పాల్గొన్నారు.

## తిరుపతి మృతి తీరని లోటు



చిట్యాల, జూలై 18 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోనీ వెంకట్రావుపల్లి (సి) గ్రామానికి చెందిన కనకం తిరుపతి మృతి అంబేద్కర్ సంఘానికి తీరని లోటని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం మండల కోశాధికారి కనకం తిరుపతి మృతి పట్ల సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటిస్తు ఆయన చిత్ర పటానికి నివాళ్ళు అర్పించారు. అనంతరం మల్లయ్య మాట్లాడుతు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందడం ప్రజల సమస్యలు పరిస్కరించుటకు ఎనలేని కృషి చేశాడని, తిరుపతి మరణం అంబేద్కర్ సంఘానికి, అంబేద్కర్ కాలనికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రపు రాజేందర్, జన్నె యుగేందర్, సరిగొమ్ముల రాజేందర్, కట్కూరి రాజు, గుర్రపు రాజమౌళి, పుల్ల ప్రతాప్, దాసారపు నరేష్, పుల్యాల సురేష్, పుల్ల అశోక్, గోల్కొండ సురేష్, పాముకుంట్ల చందర్, బొడ్డు ప్రభాకర్, మొలంగూరి శైలేందర్, లద్దులూరి సాంబయ్య, పుల్ల శైలేందర్, పుల్ల కుమార్, మాసు రాజయ్య పాల్గొన్నారు.



## ఐఐటి విద్యార్థిని సుస్మిత కు ఆర్థిక సహాయం

రాయపర్తి, జులై 18(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కిస్టాపురం గ్రామానికి చెందిన గిద్దె సుస్మిత వారణాసి లో ఐఐటి సీటు సాధించింది.ఈ సందర్భంగా విద్యార్థిని సుస్మిత ను శుక్రవారం కిస్టాపురం గ్రామ పాఠశాల పూర్వ విద్యార్థులు కత్తి సోమయ్య, టీఎన్జీవో హనుమకొండ జిల్లా కార్యదర్శి సోమయ్య,హనుమకొండ జిల్లా సంయుక్త కార్యదర్శి కత్తి రవీందర్ లు ఘనంగా సన్మానించి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. సుస్మితకు పై చదువులలో అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు భవిష్యత్తులో సుస్మిత చదువులో బాగారానించి ఉన్నత శిఖరాలను అధిరోహించి మా గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గట్టు నర్సింహ చార్యులు,తోట సోమ నర్సయ్య,చందు విష్ణుమూర్తి, కునుసోతు శ్రీను , సజ్జన్,వెంకన్న గౌరరపు దేవేందర్, సంకినేని నవీన్, చేనబోయిన సమ్మయ్య, గిద్దె సాయిలు, గిద్దె యాకయ్య, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ గా బూడిద రామ్మూర్తి



రాయపర్తి,జులై 18 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన బూడిద రామూర్తి తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కో కన్వీనర్ గా శుక్రవారం నియమితులయ్యారు.ఈ మేరకు నియమాక పత్రాన్ని అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి,సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.నా నియమకానికి సహకరించిన సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఝాన్సీ రెడ్డికి జననీరాజనం

### చెర్లపాలెం-గోపాలగిరి ఎంపీటీసీ క్లస్టర్ సమావేశం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్

### ఝాన్సి రాజేందర్ రెడ్డి




తొర్రురు జూలై 18 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక మండలం చెర్లపాలెం గోపాలగిరి, గ్రామంలో జరిగిన ఎంపీటీసీ క్లస్టర్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఝాన్సీ రెడ్డికి జనం అడుగడుగునా నిరాజనం పలికారు. మహిళలు కోలాటాలతో స్వాగతం పలికారు. శుక్రవారం ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ. గోపాలగిరి, చెర్లపాలెం గ్రామాలు నా రెండు కండ్లు లాంటివని నా జీవితానికి, రాజకీయ ప్రస్థానానికి బీజం పడిన ప్రదేశాలు ఇవే అన్నారు. ఐదు తరాలుగా మా హనుమాండ్ల కుటుంబం ఈ ప్రాంతానికి సేవలందిస్తోందని. ఈ సేవా పథం ఇకపై మరింత రెట్టింపు గా కొనసాగుతుందని ఉద్వేగభరితంగా వ్యాఖ్యానించారు. నా సొంత గ్రామమైన చెర్లపాలెం, గోపాలగిరి గ్రామాలకి రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. మన గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే నా అంతిమ లక్ష్యం అన్నారు. ఇందుకోసం నా కోడలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో సమష్టిగా అందరం పనిచేసే. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడమే మనందరిమీద ఉన్న బాధ్యత అని ఝాన్సీ రెడ్డి గుర్తు చేశారు. రాబోయే సంస్థ గత ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఓ సైనికుడు లాగా పనిచేసి, పార్టీ గెలుపుకు ఓ మైలురాయి కావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నిరంతరం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నాడని ఆయన సారాధ్యంలో మనమందరం పనిచేసి, ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే అనే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.నియోజకవర్గంలో కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఝాన్సీ యశస్విని రెడ్డిలు ఎల్లవేళలా మీ వెంట ఉంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి ఎర్రబెల్లి రాఘవరావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, తొర్రూర్ టౌన్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బసన బోయిన రాజేష్ మహిళ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష మహిళా నాయకురాలు వెలుగు రాజేశ్వరి మడిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎన్నం సోమిరెడ్డి సహదేవ్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి

### సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి

గీసుగొండ జులై 18 మేజర్ న్యూస్ (సూర్య) కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని విశ్వనాధపురం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సంపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి అంగడి వరకు గ్రామపంచాయతీ నిధుల ద్వారా రూ.52 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల చేతుల్లో గ్రామాల్లో అభివృద్ధి నిరాదరణకు,నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.గ్రామాలలోని ప్రతి వార్డులోను ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందని తెలిపారు.ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడంతోపాటు, గ్రామాలలో మౌలిక వసతులను అభివృద్ధి పరచడం కోసం, అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.రాబోయే రోజుల్లో ప్రజలందరి సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలు మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు.గ్రామాల్లోని అంతర్గత రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.ఏళ్ల తరబడి మట్టి రోడ్లతో బురద మయమైన గ్రామాలు నేడు సి సి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామన్నారు.అనంతరం నందనాయక్ తండాలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు.కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి,డిఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి సంధ్యారాణి,తహసిల్దార్ రియాజుద్దీన్, ఇంచార్జి ఎంపీడీవో పాక శ్రీనివాస్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎం శ్రీ మోడల్ పాఠశాలలో మరుగుదొడ్ల పరిస్థితి అధ్వాన్నం

### ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు


### విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఇదే పరిస్థితి

### బయటికి చెప్పలేక విద్యార్థినిల అవస్థలు

### ఉపాధ్యాయినిలకు తప్పని తిప్పలు

గణపురం, జూలై 18 మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పీఎం శ్రీ కి ఎంపిక చేసిన గణపురం మోడల్ పాఠశాలలో మరుగుదొడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయింది. విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఇదే పరిస్థితి కొనసాగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. సుమారు 400 మంది విద్యార్థులు ఉన్న మోడల్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయినిలకు వేరువేరుగా మరుగుదొడ్లు నిర్మించినప్పటికీ నిర్వహణ సరిగా లేకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుంది







పాఠశాల ప్రాంగణం మొత్తం వ్యాపిస్తుంది. పై అంతస్తులో ఉన్న మరుగుదొడ్ల పరిస్థితి మరి అద్వానంగా తయారు కావడంతో విద్యార్థులంతా క్రింది భవనంలో ఉన్న మరుగుదొడ్లను ఉపయోగించ డంతో ఒకరి తరువాత ఒకరు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది బాలుర మరుగుదొడ్లకు కనీసం తలుపులు కూడా సరిగా ఏర్పాటు చేయలేదు. పై అంతస్తులోఉన్న మరుగుదొడ్ల ప్రాంగణం మొత్తం మురుగునీటితో నిండడం వల్ల లోపలికి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని విద్యార్థులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పాఠశాలల నిర్వహణ కోసం లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నా ఫలితం లేకుండా పోతుంది. పీఎం శ్రీ కి ఎంపికైన మోడల్ పాఠశాలలో ఈ పరిస్థితి ఏర్పడడంతో విద్యార్థిని విద్యార్థులు బయటికి పిచ్చెప్పుకోలేక అవస్థలు పడాల్సి వస్తుంది. పాఠశాల మరుగుదొడ్ల పరిస్థితి పై కలెక్టర్ వెంటనే స్పందించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే మరుగుదొడ్లకు మరమ్మతులు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# పామాయిల్ సాగుతో భవిష్యత్తు బంగారం



గోవిందరావుపేట, జులై 18 (మేజర్ న్యూస్ సూర్య) : ఆయిల్ ఫామ్ పంట సాగుతో రైతుల భవిష్యత్తు బంగారంగా మారుతుందని, మరింత మంది రైతులు ఆయిల్ ఫామ్ సాగు ముందుకు రావాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని రైతులందరికీ ప్రభుత్వం అండగా నిలిచి వివిధ పంటలు పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందని, ఫామాయిల్ పంట సాగుతో రైతు పెట్టుబడి తక్కువ పెట్టి ఎక్కువ ఆదాయం పొందవచ్చని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా ఆయిల్ ఫామ్ కోతకు వచ్చిన పంట పొలాన్ని సందర్శించిన సీతక్క ఆయిల్ ఫామ్ లోని గెలలను కోతకొస్తే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. శుక్రవారం గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో పామాయిల్ పంట సాగు చేస్తున్న రైతులకు జిల్లా కలెక్టర్



**ఫామ్ ఆయిల్ పంటతో పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ**

**రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలని మంత్రి సీతక్క పిలుపు**

**రైతుల కోసం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు**

**రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క**



దివాకర టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పామాయిల్ పంట సాగు చేయడానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, పామాయిల్ పంట వేసిన పొలంలో ఇతర పంటలు వేసే అవకాశం ఉందని రెండు పంటల ద్వారా రైతుకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. జిల్లాలో పండించిన పామాయిల్ గింజలను ఇతర ప్రాంతాలకు తరలించకుండా ములుగు మండలం జంగాలపల్లి గ్రామ సమీపంలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం దేశంలోని ప్రజలందరూ సంతోషంగా ఉంటారని, ప్రకృతి కలుషితం కాకుండా చెట్లను కాపాడుకోవాలని తెలిపారు. గోవిందరావుపేట్ మండలంలో 70 ఎకరాలలో పామాయిల్ పంట సాగు చేయడం హర్షించదగ్గ విషయమని, ఐదు ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతు బండమీది కుమారస్వామికి అభినందనలు తెలుపుతూ సత్కరించారు. నాలుగు సంవత్సరాలు ఆయిల్ ఫామ్ తోటలు కాపాడితే 30 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం



ప్రతినెల వస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలలను కె ఎన్ బయోసైన్స్ కంపెనీ కొని ఒక టన్నుకు 17,463 నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని, వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని రైతులను మంత్రి కోరారు. రానున్న రోజులలో రైతులను ఒప్పించి పామాయిల్ పంట సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రకాల నేలాల్లో సాగు చేయవచ్చని, బై బ్యాక్, ఏర్పాటు చేయగల పంట ఆయల్ ఫామ్ అని, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కూడా జిల్లా మంత్రి చొరవ వల్ల మంజూరు కావడం జరిగిందని తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగును ఈ జిల్లాలో 2002-23వ సంవత్సరంలో 820 ఎకరాలు 2023-2024 సంవత్సరంలో 834 ఎకరాలు 2024-25 వ సంవత్సరంలో 99 ఎకరాలు ఇప్పటివరకు ఈ సంవత్సరం 246 ఎకరాలు సాగు చేయడం జరిగిందని, నాలుగో సంవత్సరంలో మొదటి కోత 2, 3 టన్నుల దిగుబడి, ఏడవ 7 సంవత్సరం నుండి 10 పదవ సంవత్సరం వరకు, పది టన్నుల దిగుబడి వస్తుందని తెలిపారు. అనంతరం చలవాయి పిఎస్ఆర్ గార్డెన్స్ వద్ద హరితహారంలో భాగంగా మంత్రి సీతక్క కలెక్టర్ తో కలిసి మొక్కలను నాటారు. మండలంలోని నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు రేషన్ కార్డు పత్రాలను మంత్రి సీతక్క అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి, డి. సంజీవ రావు, డిఎం డిసిఎస్ఓ రాంపతి, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, ములుగు డివిజన్ ఉద్యాన అధికారి శ్రీకాంత్, ఏటూర్ నాగారం డివిజన్ ఉద్యాన అధికారి కోపిరి లావణ్య, తహసిల్దార్ సృజన కుమార్, ఏఈఓ గోపాల్ రెడ్డి, ఆయిల్ ఫామ్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ కుమార్ రెడ్డి, ఆయిల్ ఫామ్ ఫీల్ స్టాఫ్ నవీన్, సురేష్, ప్రజా ప్రతినిధులు, ఆయిల్ ఫామ్ రైతులు, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాన్స్ జెండర్ల ఉపాధి కోసం

# దరఖాస్తులు ఆహ్వానం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై.18, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలోని నిరుద్యోగులైన ట్రాన్స్ జెండర్లకు ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉపాధి కి దరఖాస్తు లకు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఇంచార్జ్ సంక్షేమ అధికారి శిరీష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికలాంగులు, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఉపాధి కల్పించడంతో పాటు, స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు డ్రైవింగ్, ఫోటో, వీడియో గ్రఫీ, బ్యుటీషియన్, జ్యూట్ బ్యాగ్ మేకింగ్, టైలరింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించబడునని జిల్లా పరిధిలో అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్లో http://wdsc.telangana.gov.in నందు ఈ నెల 23లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

భీమదేవరపల్లి, జూలై 18(మేజర్ న్యూస్ సూర్య): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఇందిరమ్మ





ఇండ్ల పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించుకున్న ఆలస్యం చేయకుండా పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చూసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అవసరమయ్యే ఇసుక, కంకర, స్టీల్, తదితర నిర్మాణ సామగ్రి లో ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్, స్థానిక ఎంపీడీవో వీరేశం, ఎంపీఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం



పేద ప్రజలకు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది పేద ప్రజలకు న్యాయం జరిగింది

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే రోల్ మాడల్ గా నిలుస్తుంది

ఉచిత సన్న బియ్యం పంపిణి ఒక చరిత్ర

ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 21వేల కోట్ల రుణమాఫీ చేసిన రికార్డ్ కాంగ్రెస్ ప్రభుత్వానిది

చాతకాని వారు, చేయలేని వారు చాలా మాట్లాడుతారు

ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నాం

నియోజకవర్గ అభివృద్దే నాకున్న ఏకైక ఎజెండా

నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి





సంగెం, జులై 18 (మేజర్ న్యూస్ సూర్య ): తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాల అమలులో దేశానికే రోల్ మాడల్ గా నిలుస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సంగెం మండలం ఆశాలపల్లి క్రాస్ రోడ్డులోని కూచన గార్డెన్ నందు ఎమ్మెల్యే తో పాటు వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి వరంగల్ ఆర్డీవో శ్రీ సత్యపాల్ రెడ్డి డీయస్ వో శ్రీ కిష్టయ్య జిల్లా అధికారులతో కలిసి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 10ఏళ్ళు అధికారంలో ఉన్న పాలకులు ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. ఇంకా కొత్త రేషన్ కార్డు రాని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఉచిత సన్న బియ్యం పంపిణి ఒక చరిత్ర అని కొనియాడారు. ప్రతిపక్షాలు కావాలని ప్రభుత్వం పై విమర్శలు చెస్తున్నాయని ఆరోపించారు. చేతకాని వారు, చేయలేనివారు చాలా మాట్లాడుతారని అన్నారు . ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన రికార్డ్ కాంగ్రెస్ ప్రభుత్వానిది అని పేర్కొన్నారు. త్వరలోనే నూతన పెన్షన్లు కూడా మంజూరు కాబోతున్నాయని వెల్లడించారు. గత 10ఏళ్ళు అధికారంలో ఉన్న వాళ్ళు ఎలా కేసుల పాలు అవుతున్నారో ప్రజలు గమనించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18నెలల కాలంలో మునుపెన్నడూ లేని విదంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వెల్లడించారు. ప్రతి పక్షాలు వాళ్ళ రాజకీయ ఉనికి కోసమే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని కానీ ఇక్కడ జరిగే అభివృద్ధి మాత్రం వాళ్ళ కళ్ళకు కనిపించడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను అందిటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు 13వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. మండలంలో 410 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు. పేదలందరికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. ఏ గ్రామానికి వెళ్లిన పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కనిపిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఎవరూ కూడా పథకాల అమలులో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులతో పాటు కేవలం 9రోజులలోనే 64లక్షల మంది రైతుల ఖాతాలలో 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. 25లక్షల మందిరైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలకు 500రూపాయల బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వివరించారు. పరకాల నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. నాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డు ఇవ్వకపోవడంతో నిరాశతో పేదలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూశారని అన్నారు. పేదల కళ్ళలో ఆనందం చూస్తుంటే నాకు గర్వంగా ఉందన్నారు.నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం నిరంతరమైన ప్రక్రియ అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు.నాలుగు పవిత్రమైన కార్యక్రమాలు సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు ను తీసుకున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సోషల్ మీడియా ద్వారా బిఆర్ఎస్, బిజెపి నాయకుల అసత్యపు ప్రచారాలను త్రిప్పి కొట్టాలని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాబోయే రోజుల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. పరకాల నియోజకవర్గంలో మహిళల అభ్యున్నతి కొరకు మహిళా డైరీ, స్కిన్ డెవలప్మెంట్ సెంటర్ను ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజ్ కుమార్ ఎంపీడీవో రవీందర్ మండల అధికారులు, పలు గ్రామాల రేషన్ డీలర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉపాధిలో మార్గాలు వెతకాలి

### స్వయం ఉపాధికి ప్రాధాన్యం ఇవ్వాలి

### బేకరీ ప్రారంభోత్సవంలో

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రేగొండ, జూలై 18, మేజర్ న్యూస్ (సూర్య) : యువత ప్రభుత్వం మీద మాత్రమే ఆధారపడకుండా స్వయం ఉపాధి అవకాశాలను అన్వేషిస్తూ శ్రమించి ఎదగాలనే సంకల్పం ఉండాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. శుక్రవారం రేగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన ముదురుకోళ్ల సన్నీ ప్రారంభించిన శ్రేష్ఠ బెంగుళూరు బేకరీ





ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, రిబ్బన్ కట్ చేసి బేకరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్న నేపథ్యంలో వ్యాపారాలు, స్వయం ఉపాధి మార్గాలు మాత్రం విస్తృతంగా ఉన్నాయి. యువత తమ ప్రతిభను ఉపయోగించు కుంటూ వ్యాపార రంగంలోకి అడుగుపెడితే మంచి అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చిన్న వ్యాపారాలు కూడా పట్టుదలతో ప్రయత్నిస్తే పెరిగే అవకాశం ఉందని, గ్రామాల్లో ఇలాంటి మంచి ప్రయత్నాలు ప్రశంసనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ వెంట మార్కెట్ కమిటీ ఛైర్మన్ కిష్టయ్య, ఉమ్మడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య,పీఎసిఎస్ ఛైర్మన్ విజ్జన్ రావు,జిల్లా నాయకులు నాయినేని సంపత్ రావు, పట్టేం శంకర్, పున్నం రవి పలువురు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వన మహోత్సవంలో మొక్కలు నాటి సంరక్షించాలి

### పరకాల శాసనసభ్యులు - రేవూరి ప్రకాశ్ రెడ్డి

గీసుగొండ జులై 18 మేజర్ న్యూస్ (సూర్య)పర్యావరణ పరిరక్షణ కు ప్రతీ ఒక్కరూ పాటు పడాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.శుక్రవారం గీసుగోండ మండలం కొనయమాకుల రైతు వేదిక వద్ద వన మహోత్సవంలో భాగంగా అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి,వాటిని సంరక్షించే బాధ్యత తీసుకొని, భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలన్నారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు విరివిరిగా చెట్లను పెంచాలన్నారు. వాతావరణం ఆహ్లాదకరంగా ఉండడానికి ప్రధాన కారణం పచ్చదనం అని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి,డిఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి సంధ్యారాణి,తహసిల్దార్ రియాజుద్దీన్,ఇంచార్జి ఎంపీడీవో పాక శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్,నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమరా రెడ్డి,కొండేటి కొమురారెడ్డి, గోదాసి చిన్న,వీరేశం,మాజీ ఎంపీటీసీ సారంగపాణి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దసర,దీపావళి పండుగలా అనిపిస్తుంది

**కొత్త రేషన్ కార్డుల జారీతో పేద కుటుంబాలలో ఆనందం**

**పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం**

**సంక్షేమ పథకాల్లో రాష్ట్రంలోనే పరకాల నియోజకవర్గం మొదటిస్థానం**

**రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ఆశీర్వదించండి**

**తెలంగాణను ఆంధ్రా కంటే బీఆర్ఎస్ ఎక్కువ దోచుకుంది**

**రానున్న మరో 5ఏళ్లు కాంగ్రెస్ పార్టీదే అధికారం**

**సంక్షేమ పథకాల అమలులో**

**మొదటి స్థానంలో పరకాల నియోజకవర్గం**

**గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో**

**ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు**

**పరకాల ఎమ్మెల్యే- రేవూరి ప్రకాష్ రెడ్డి**

**లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



గీసుగొండ జులై 18 మేజర్ న్యూస్ (సూర్య)గత 10 ఏళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు అందివ్వడం సంతోషకరమైన విషయమని,దసరా,దీపావళి పండుగలా అనిపిస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.శుక్రవారం గీసుగొండ మండలం లోని15,16 డివిజన్ లకు చెందిన పేద కుటుంబాలకు పిఎస్ఆర్ గార్డెన్స్ యందు నూతన రేషన్ కార్డులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ...అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమ ని అన్నారు. ప్రజల సంక్షేమా నికి తాను మొదటి ప్రాధాన్యత ఇస్తానని,కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,సీఎం ఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పథకాలను మంజూరు చేస్తున్నామని అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.గత 10 సంవత్సరాల నుండి నూతన రేషన్ కార్డు ఇవ్వకపోవడంతో నిరాశతో పేదలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూశారని అన్నారు. పేదల కళ్ళలో ఆనందం చూస్తుంటే గర్వంగా ఉందన్నారు.కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎంఆర్ చెక్కుల పంపిణీలో పరకాల నియోజక వర్గం ముందంజలో ఉన్నామని అన్నారు.రాష్ట్ర స్థాయిలో 11 లక్షల మూడు వేల మందికి నూతన రేషన్ కార్డులు జారీచేసినట్లు తెలిపారు.నీళ్లు నిధులు నియామకాల పేరుతో తెలంగాణ సెంటిమెంట్ తో ప్రజలను రెచ్చగొట్టిన కెసిఆర్ కుటుంబం వారి పాలనలో అందినంత దోచుకున్నారని,ఆంధ్ర నాయకత్వం దోచుకున్న దానికంటే కేసీఆర్ కుటుంబం అధికంగా దోచుకున్నారన్నారు.ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు, పెట్రోల్ పంపులు నిర్వాహణ,పాల డైరీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం సమాజం ఆనందంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి,డిఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి సంధ్యారాణి,తహసిల్దార్ రియాజుద్దీన్,ఇంచార్జి ఎంపీడీవో పాక శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్,నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి,కొండేటి కొమురారెడ్డి, గోదాసి చిన్న,వీరేశం,మాజీ ఎంపిటీసీ సారంగపాణి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నల్ల కాలువకు మరమ్మతులు చేపట్టాలి

**గండ్లు పూడ్చి వేసి ఆయకట్టుకు నీరందించాలి**

**ఎమ్మెల్యే గండ్ర కు ఆయకట్టు రైతుల వినతి**



గణపురం రూరల్ జూలై 18 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ శివారు నల్ల కాలు వకు మరమ్మతులు చేపట్టా లని గండ్లు పూడ్చి ఆయక ట్టుకు నీరందించా లనిశు క్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు ఆయకట్టు రైతుల వినతి పత్రం అందజేశారు. మలహా ల్ రావు మాటు ఆయకట్టు నల్ల కాలువ గండ్లు పూడ్చి వేసి మాటు నుండి చెల్పూరు కుందయ్యపల్లి శివారు వరకు కాలువ పూడికతీత పనులు చేపట్టాలని వ్యవసాయానికి నీరు అందని పరిస్థితి నెలకొందని ప్రతి సంవత్సరం కాలువలు పూడికతీత పనులు సక్రమంగా లేక కాలువ పొడుగునా భారీగా గండ్లు పడడం తో ఒక్కచుక్క నీరు కూడా చివరి ఆయకట్టు వరకు అందడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఇప్పటికే వర్షాలు పడక రైతులు ఇబ్బంది పడుతున్నారని వరి నార్లు ఎండిపోతున్నాయని గణపురం చెరువు నీరు వృథాగా మొరంచ వాగులో పడి పోతున్నాయని కాలువలు సరిగా లేకపోవడం వల్లేనని, రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని కాలువలకు మరమ్మతులు చేపట్టి తమకు న్యాయం చేయాలని రైతులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.



## మృత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ములుగు టౌన్, జులై 18, (మేజర్ న్యూస్) : నెమలి ఉదయ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రంగారావుపల్లి లో ఇటీవల మృతి చెందిన ఎం ఆర్ పి ఎస్ కార్యకర్త కొత్తూరి రవి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50కేజీల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కో ఆర్డినేటర్ నెమలి నర్సయ్య మాట్లాడుతూ కొత్తూరు రవి ఎం ఆర్ పి ఎస్ ఉద్య మాలలో చురుకుగా పాల్గొనే వాడని, ఆయన మరణించడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంక్షేమ సమితి జిల్లా నాయకులు గద్ద మల్లయ్య యాదవ్, ఎం ఆర్ పి ఎస్ నాయకులు కొమ్ముల సతీష్ మాదిగ, పసుల కిరణ్ మాదిగ, పసుల రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు

## పశు సంపదను సంరక్షించుకోవాలి

**వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్**

**నరకుడు వెంకటయ్య**

వర్ధన్నపేట జూన్ 18 మేజర్ న్యూస్ సూర్య:రైతన్నలు పశు సంపాదన సంరక్షించుకొని పెంపొందించుకోవాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణారెడ్డి లు అన్నారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ, వర్ధన్నపేట ఆధ్వర్యంలో ఐనవోలు మండలం కక్కిరాలపెల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంను నరకుడు వెంకటయ్య, చైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ , వర్ధన్నపేట, శ్రీ సరికొండ కృష్ణా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి వారు మాట్లాడుతూ వర్ధన్నపేట మార్కెట్ పరిధిలో వర్ధన్నపేట అయినవోలు రాయపర్తి మండలాలలో ఉచిత పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతన్నకు పశు సంపద ఆర్థికంగా రెండు దారుణం అందించడం జరుగుతుం దన్నారు. రైతులు కేవలం వ్యవసాయం మీదనే ఆధారపడకుండా పశుసంపాదన సైతం పెంపొందించుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని సూచించారు. రైతులు పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎండి మహబూద్,బండి సంపత్ గౌడ్,కర్ర మాలతి రెడ్డి,అల్ల కొమురయ్య,పుల్లూరు దామోదర్ మార్కెట్ కార్యదర్శి యమ్.శ్రీనివాస రాజు , సభ్యులు ఎండి.ఖాజామియా , పుల్లూరు దామోదర్ , డాక్టర్ శరత్ కుమార్ , మార్కెట్ సిబ్బంది , గ్రామస్థులు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళ ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం...





**మహిళలకు ఈ ప్రభుత్వ హయాంలో ప్రతిరోజు బతుకమ్మ పండుగే...**

**మహిళాల అభ్యున్నతికి ప్రభుత్వం అందించే సహకారాలను అందరు సద్వినియోగం చేసుకోవాలి.....**

**ప్రజా పాలనలో ప్రతి మహిళా ఒక ఇందిరా గాంధీ లాంటి శక్తివంతమైన మహిళగా ఎదగాలని ఆకాంక్ష...**

**మహిళల సాధికారత, పేదలకు న్యాయం కోసం.. మన కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది...**

**మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి**

**మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్**

మహబూబాబాద్ జులై18 మేజర్ న్యూస్ (సూర్య)హబూబాబాద్ పట్టణంలోని యశోద గార్డెన్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు, బ్యాంకు లింకేజ్, రుణాలు లోన్ బీమా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో లు పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహబూబాబాద్ నియోజకవర్గంలోని 4 మండలాలకు చెందిన బ్యాంకు లింకేజ్ – 3033 గ్రూపులకు 241.58 కోట్ల



రూపాయలు , వడ్డీ లేని రుణాలు – 10652 గ్రూపులకు 11.58 కోట్ల రూపాయల లోన్ బీమా , ప్రమాద బీమా చెక్కులు 35 మంది సభ్యులకు %=o%. 67.43 లక్షల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. అందులో భాగంగా మహిళలకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల, బస్సులు, పెట్రోల్ పంపుల నిర్వహణ బాధ్యత, అప్పగించి కోటి మంది మహిళలను కోటిశ్వరులని చెయ్యడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం అని తెలిపారు. మహిళా సంఘాల అభివృద్ధి ద్వారా గ్రామీణ స్థాయిలో సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ రుణాలు ఆయా కుటుంబాలకు కొత్త జీవనోపాధికి మార్గం వేస్తాయన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు జీవితాలలో భారీ మార్పులను తీసుకువస్తున్నామని, ఈ కార్యక్రమాలు సమాజ నిర్మాణానికి భద్రమైన బంధాలుగా నిలుస్తాయి అని అన్నారు.




రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 50% మహిళలకు రిజర్వేషన్ల ను కరారు చేయనున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కృష్ణవేణి , డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, అదనపు డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా సమైక్య అధ్యక్షులు స్వరూప ,ఎమ్మార్వో ,ఎంపీడీవో, గూడూరు ఎమ్మార్వో, మార్కెట్ వైస్ చైర్మన్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, డిపిఎంలు, ఏపీఎం తిలక్, సీసీలు, జిల్లా నాయకులు మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మహిళా సంఘాల సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు అందించకుంటే

# సీఎం రేవంత్ ఇంటి ముందు ధర్నా చేస్తాం









### దేవాదుల కాలువల్లో సాగునీరు విడుదల చేయాలని పాదయాత్ర

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల జూలై 18 మేజర్ న్యూస్ (సూర్య):రైతులకు కాలువల ద్వారా చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్ లు, రిజర్వాయర్లు నింపాలని రైతుల పక్షాన భారీ ఎత్తున రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి దేవరుప్పుల మండలంలోని మాధాపురం కెనాల్ నుండి శాతాపురం కెనాల్ వరకు పాదయాత్ర చేసిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వానాకాలంలో వర్షాలు కురవక దేవాదుల కెనాల్ కాలువలో నీళ్లు విడుదల చేయకపోవడంతో రైతుల కష్టాలను తెలుసుకొని వారితో మాట్లాడి వారికి మనో ధైర్యాన్ని నింపడానికి పంటపొలాలను రైతులతో కలిసి పరిశీలించి వారం రోజులలో దేవాదుల కాలువలో నీళ్లు వదలకుంటే సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండిపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆగం చేస్తుందని రైతులు అరిగోస పడుతున్నారని రైతుల పక్షాన నిలబడి ఏ పోరాటం చేయడానికైనా సిద్ధంగా ఉన్నానని మాజీ మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి దేవరుప్పుల పాలకుర్తి మండలాల మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ పసునూరి నవీన్ కుమార్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ మాజీ జిసిసి చైర్మన్ గాంధీ నాయక్ మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్ సింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ బీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు సీనియర్ నాయకులు జేరిపోతుల సాయిలు జోగు సోమనరసయ్య ఆలకుంట్ల యాదగిరి చిలిపురం సోమయ్య ఎండి కాసీమ్ మజార్ పాషా కూతాటి నరసింహులు తీగల సత్తయ్య కొత్త జలంధర్ రెడ్డి అనంతోజు కృష్ణమూర్తి మల్లిపెద్ది శ్రీనివాస్ రెడ్డి కత్తుల విజయ్ కుమార్ రెడ్డి శీల తిరుమలేష్ తాటిపెల్లి మహేష్ బస్వ వెంకన్న దుబ్బాక రత్నాకర్ రెడ్డి కారుపోతుల బిక్షపతి మైదం జోగేశ్వర్ కోతి ప్రవీణ్ గండిపల్లి యాకయ్య తోటకూరి క్రిష్టయ్య లొడంగి వెంకటేశ్వర్లు మేకపోతుల నరసింహులు బోనగిరి యాకస్వామి మాచర్ల బాబు గేమా నాయక్ దేవా నాయక్ రాజన్న నాయక్ చింత యాదగిరి వర్రె మధు ఎర్రయ్య గోపాల్ దాస్ మల్లేష్ గొడిశాల మల్లేష్ నక్క రమేష్ తోటకూరి దశరథ మడికొండ ఎల్లయ్య తోటకూరి రామచంద్రు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్ చింత పరశురాములు మేడ విద్యాసాగర్ కత్తుల సుధాకర్ సులుగూరి మహేష్ రాజ్ కుమార్ ఆనంద్ తాళ్లపల్లి మహేష్ బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు మధు గుండె రమేష్ నలుగూరి పరుశురాములు మేడ దయాకర్ వడ్లకొండ వినయ్ కారుపోతుల గిరి వంగ అర్జున్ పానుగంటి కృష్ణ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్

జనగామ టౌన్.జులై 18 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా 26 వ వార్డులో అడిషనల్ కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ఆదేశానుసారం మున్సిపాల్ సిబ్బంది మరియు మెప్మ సిబ్బంది 26 వ వార్డు లో ఇల్లిల్లు తిరిగి తడి పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనానికి ఇవ్వాలని.పురపాలక సంఘం జనగామ పారిశుద్ధ విభాగం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా 26 వ వార్డులో శ్రీయుత అడిషనల్ కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ఆదేశానుసారం మున్సిపాల్ సిబ్బంది మరియు మెప్మ సిబ్బంది 26 వ వార్డు లో ఇల్లిల్లు తిరిగి తడి పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనానికి ఇవ్వాలని మరియు కాలువలలో చెత్త వేయవద్దని అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

జనగామ మున్సిపాలిటీ పట్టణ పరిధిలో స్థిరమైన మరియు పర్యావరణ అనుకూలత నగరంగా అభివృద్ధి చేయడం గూర్చి వందరోజుల ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్పైగోపయ్య పులి శేఖర్ వార్డు ఆఫీసర్ లు మెప్మా టిఎంసి, సి ఓ , ఆర్ పి ఓబి లు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో వరుస దొంగతనాలు

## తాళం వేసి ఉన్న ఇళ్ళే టార్గెట్



డోర్నకల్ జూలై 18: మేజర్ న్యూస్ (సూర్య) డోర్నకల్ మండలంలో వరుస దొంగతనాలతో ప్రజలు భయభ్రాంతులకు గురైతున్నారుమండలంలోని చిలుకోడు పెరుమాళ్ళసంకీస గ్రామాల్లో వరస దొంగతనాలు జరుగుతున్నాయి ఇంటికి తాళం వేసి ఉంటే ఆ ఇల్లు గుల్ల తాళ్ళం వేసి ఉన్న ఇళ్ళే టార్గెట్ గా భారీ ఎత్తున నగదు, బంగారం,వెండి అపహరించుకోని పోతున్నారు.తాజాగా చిలుకోడు గ్రామంలో మంద.గోపయ్య ఇంట్లో 6తులాల బంగారం, యాభైవేల నగదు,వెండి అపహరించుకోని పోయారు.పెరుమాళ్ళసంకీస గ్రామానికి చెందిన వీరబాబు పోక్లైన్ మీషన్ ధ్వంసం చేసిన దుండగులు వరస దొంగతనాలతో స్థానిక ప్రజలు సతమతమవుతున్నారు పోలీసుల వైఫల్యంతో కేటుగాళ్లు రెచ్చిపోతుండటంతో మండల ప్రజలు భయం గుప్పిట్లో బ్రతుకుతున్నారు.

### మహిళ మెడలో నుండి బంగారు పుస్తెలతాడు లాక్కొని వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు...

కేసముద్రం, జూలై 18: కేసముద్రం మండలం, కల్వల గ్రామానికి చెందిన బొడ్డు వెంకటమ్మ అనే మహిళ శుక్రవారం ఉదయం పొలం వద్దకు వెళు తుండగా మార్గ మధ్యలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆమెను అడ్డగించి మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్కొని పరారైనట్లు తెలిసింది. సమాచారం అందుకున్న కేసముద్రం పోలీసులు వెంటనే స్పందించి నెల్లికుదురు మండలం లోని ఆలేరు గ్రామం సమీపంలో నిందితులను పట్టుకున్నట్లు తెలిసింది. కాగా నిందితులను గంట వ్యవధిలోనే పట్టుకున్న పోలీసులను ప్రజలు శభాష్ పోలీస్..అని అభినందిస్తున్నారు.

## స్నేహితురాలుకు ఆర్థిక సహాయం



జనగామ జిల్లా, సూర్య, ప్రతినిధి,జులై 18 జనగామ. ఏబీవీ హై స్కూల్ 2003 బ్యాచ్ 10వ తరగతి మిత్రురాలు శోభ మరణించిన తర్వాత తన కూతురు అయినటువంటి ప్రశాంతి రేఖ పేరు పైన 50 000.అమౌంట్ ఫిక్స్ చేయాలని నిర్ణయంతో అందరం కలిసి ముందుకు రావడం జరిగింది. ఇందులో భాగంగా మన మిత్రులు పంపిన అమౌంట్ మొత్తం 36,000/- అయినాయి.50,000/- పూరించడానికి గానుమన మిత్రులకు రాజ్ కుమార్ ఫోన్ చేయడంతో వెంటనే స్పందించి నేతి శ్రీమాన్ - 5000/- .దండిగ రాజు.-5000/-,బానోత్.రమేష్ - 4000/-పెద్ద మనస్సు చేసుకొని పెద్ద అమౌంట్ ఇవ్వడం జరిగింది. మొత్తం 50,000/- సుకన్య సమృద్ధి యోజన స్కీంలో వేయడం జరిగింది.కావున ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వనమహొత్సవం





కేసముద్రం,జూలై 18: కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోనిప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వన మహొత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగ స్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.కళాశాల ఆవరణలో విద్యార్థులు, అధ్యాపకులు కలిసి వివిధ రకాల మొక్కలను నాటారు. కాగా నాటిన మొక్కలు సంరక్షణ బాధ్యతను విద్యార్థులు స్వయంగా తీసుకోవడం విశేషం.ఈ సందర్భంగా డా.రాజు మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఒక్కోక్క మొక్క నాటి దానిని పరిరక్షిస్తే భావితరాల వారికి ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించగలుగుతాం అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి, చింతేటి మైసయ్య, గడిదెల రాజు, ఉడుత రవి, యాదగిరి , సోమ ప్రవీణ్, మహమ్మద్ మున్ని, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒకేషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకుల్యాబ్ టెక్నీషియన్ ఏర్పాటు చేయాలి



### సిపిఎం మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు పలురకాల సమస్యలపై కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

నెల్లికుదురు జులై 18 మేజర్ న్యూస్(సూర్య) మండలంలో ఉన్న సమస్యలను వెంటనే తీర్చాలని సిపిఎం మండల కార్యదర్శి సైదులు అన్నారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సుడిగాలి పర్యటనలో భాగంగాశుక్రవారంమండల కేంద్రానికి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రావడంతోసిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులుపలురకాల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కి అందజేశారు.అనంతరం సైదులు మాట్లాడుతూ మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థుల కోసం ల్యాబ్ టెక్నీషియన్ ఏర్పాటు చేసి అదనపు గదులు నిర్మించాలని ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లను మరమ్మతులు చేయించాలని సాంఘిక సంక్షేమ హాస్టల్లో మంచినీటి సమస్య పరిష్కరించాలని మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలను 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని స్థానిక హాస్పిటల్ లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి కోసం బోర్లు మంజూరు చేయాలని అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు మండల సమస్యలు విన్నవించడం జరిగిందని అన్నారు.

సూర్య



# స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు చేనేత సహకార సంఘం ఎన్నికల నిర్వహించాలి

**-అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి బాసాని బాలకృష్ణ**



శాయంపేట, జులై 18, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి బాసాని బాలకృష్ణ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో కార్మికులకు న్యాయం జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 7 సంవత్సరాలుగా ఇన్చార్జిల పాలనలో చేనేత సహకార సంఘాలు నడవడం జరుగుతుందని గత ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు పెట్టిన పాపాన పోలేదని వాపోయారు. గత ప్రభుత్వం లాగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల దగ్గరికి వస్తున్న చేనేత సహకార సంఘాల ఎన్నికల జరుపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి చేనేత సంఘాల బలోపేతానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.


# గోరింటాకు ఔషధం



జనగామ జులై 18, మేజర్ న్యూస్ సూర్య : గోరింటాకులో ఔషధ గుణాలున్నాయి, అంతేకాకుండా ఇది చర్మ సంరక్షణకు, ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి రక్షణకు ఉపయోగపడుతుంది. శరీరాన్ని చల్లబరుస్తుంది అని తెలిపారు. మైదాకు కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు హైమా, జ్యోతి, అనిత, శ్వేత, రాధిక, సరితా, బాలమని, రాణి, లావణ్య, వందన.

# వరంగల్ 3 వ డివిజన్ లో ఇందిరమ్మ లబ్ధిదారుల కు ఇండ్ల పత్రాలు,కళ్యాణ లక్ష్మి, సియంరిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ





ఎనమాముల జూలై 18 మేజర్ న్యూస్ సూర్య: హన్మకొండ అంబేద్కర్ భవనంలో జరిగిన సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు, షాద్ ముభారక్, కళ్యాణ లక్ష్మి , సి యం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో వర్ధన్నపేట శాసనసభ సభ్యులు కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో పార్టీ లకు అతీతంగా అసలైన నిరుపేద కుటుంబ లకు షాద్ ముభారక్, కళ్యాణ లక్ష్మి , ఇందిరమ్మ లబ్ధి దారులను గుర్తించి మరియు అనారోగ్యం తో చికిత్స పొందిన వారికి సియం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేసినట్టు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో కాంగ్రెస్ తరుపున పోటీ చేసిన అభ్యరులను గెలిపించిన బాధ్యత మీదే అని అన్నారు. కార్యక్రమంలో వరంగల్ 3 వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభరాణి అనిల్, వరంగల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుద్ధ పెద్దన్న , జన్ను అరుణకర్ , వరంగల్ మండల అధ్యక్షుడు జన్ను సుధాకర్ , బిజిలి సంపత్,జన్ను జాసన్ , బోయినీ ఐలయ్య ,ఎర్రోళ్ల ప్రసాద్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు జన్ను సుదర్శన్, ఎర్రోళ్ల ప్రేమలత, యువజన నాయకులు జన్ను సురేందర్, సిలివేరువిజయ్, గొల్లపల్లి రాము తదితరులు పాల్గొన్నారు

# ఆర్టిసి కాలనీ పార్క్ స్థలాన్ని కాపాడాలి.





హసన్పర్తి, జులై 18, మేజర్ న్యూస్ (సూర్య).హసన్పర్తి 66వ డివిజన్ ఆర్టీసీ కాలనీలో పార్కు స్థలంపై అక్రమంగా జరుగుతున్న నిర్మాణం సంబంధించి కమిషనర్, మేయర్ కు గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదు ఇవ్వడంతో, టౌన్ ప్లానింగ్ అధికారుల వచ్చి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అధికారులతో కలిసి పరిశీలించి, పార్కు స్థలాన్ని కాపాడే చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు.

## ప్రతి ఒక్కరు మొక్కను నాటాలి








తరిగొప్పుల జులై 18 మేజర్ న్యూస్ సూర్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడవుల శాతాన్ని పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు తరిగొప్పుల మండలంలోని సోలిపురం గ్రామంలో శుక్రవారం రోజున వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయ లు మరియు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ నటి నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరు వాహనా కాలుష్యం నీటి కాలుష్యం ఫ్యాక్టరీ నుంచి వచ్చే దట్టమైన పొగలతో వాతావరణంలో అనేకమైన మార్పులు జరుగుతున్నాయని దీని ద్వారా సరైన సమయంలో వర్షాలు పడక ఇబ్బందులు తలెత్తుతున్నాయని మనం పీల్చే గాలి కూడా రానున్న రోజుల్లో కలుషితమైపోతుందని, ఇప్పటికే చాలా ప్రాంతాలలో గతంలో కంటే ఇప్పుడున్న రోజులలో చాలావరకు ప్రజలు జబ్బుల బారిన పడుతున్నారన్నారు వీటికి ప్రత్యామ్నాయంగా ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్కను నాటి సంరక్షించాల్సిన బాధ్యత తీసుకొని మొక్కలు నాటాలని విద్యార్థులకు వారు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాములు, తో పాటు ఉపాధ్యాయ బృందం పద్మావతి పద్మజ కార్తీక్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రజల అవసరాల దృష్ట్యా అభివృద్ధి పనులు చేపిస్తా





**వర్షాకాలం సమీపిస్తున్న క్రమంలో నిర్ణీత సమయంలో రోడ్లు,డ్రైన్ నిర్మాణాలు పూర్తి చేయిస్తా**

**శ్రీనివాస కాలనీ లోని రోడ్లు, డ్రైనేజీలను దశల వారిగా పనులు పూర్తి చేపిస్తా.**

**వర్ధన్నపేటఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు.**

హసన్పర్తి, జులై 18, మేజర్ న్యూస్ (సూర్య).ప్రజల అవసరాల దృష్ట్యా ప్రతి కాలనీలో దశల వారీగా అభివృద్ధి పనులు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట నియోజవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ పరిధిలోని ఎర్రగట్టుగుట్ట , శ్రీనివాస కాలనీ లో చిన్నపాటి వర్షానికే డ్రైనేజ్ నీళ్లు ఇళ్ళలోకి వస్తున్నాయని స్థానిక నాయకులు, ప్రజలు సమాచారం అందించగా శుక్రవారం క్షేత్రస్థాయిలో కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని త్వరితన పనులు పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజుని కాలనీ వాసులు బొకే అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..స్థానిక ప్రజల అవసరాల దృష్ట్యా సమవుజ్జిగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న క్రమంలో నిర్ణీత సమయంలో నిధులు మంజూరు చేయించి రోడ్లు,డ్రైన్ నిర్మాణాలు పూర్తి చేయిస్తానన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే నాగరాజుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

అభివృద్ధి కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, ప్రజలు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తే ఒక్కొక్కటిగా చేసుకుంటూ వస్తున్నాయి పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం సమవుజ్జీగా చేస్తున్నామని తెలిపారు. గడిచిన పందేల్లో చాలా కాలనీలలో డ్రైన్, సీసీ రోడ్ల అవసరం ఉన్నదని క్రమేపీ మున్సిపల్ నుంచి స్టాంప్ డ్యూటీ నుంచి నిధులను తీసుకొని వచ్చి పనులను చేపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో హసన్పర్తి పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, వీసం సురేందర్ రెడ్డి, ఎల్ఐసి వెంకన్న, పాడి గణపతి రెడ్డి, ఇనుగల రామ్ రెడ్డి, తోకల లక్ష్మారెడ్డి బండ రత్నకర్ రెడ్డి, మదిపేల్లి మదన్ గౌడ్, మట్టెడ భారత్, పెద్దమ్మ సురేష్, ఓదెలు భాస్కర్, కాలనీ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ తరగతులు..

కేసముద్రం, జూలై 18:కేసముద్రం మండలం, కల్వల మోడల్ జూనియర్ కళాశాల యందు ఇంటర్ బోర్డు ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాలలోని విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ఉచిత ఆన్లైన్ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పరిమి నవీన్ తెలిపారు.శుక్రవారం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నీట్, జేఈఈ, క్లాట్ వంటి పోటీ పరీక్షలకు ఫిజిక్స్ వారి ఖాన్ అకాడమీ ఆన్లైన్లో ఫ్రీ కోచింగ్ తరగతులు ప్రారంభమైనట్లు తెలిపారు. బైపిసి విద్యార్థులకు నీట్,ఎంపీసీ విద్యార్థులకు జేఈఈ, ఆర్ట్స్ విద్యార్థులకు క్లాట్ తరగతులు ఆన్లైన్లో ప్రారంభమైనట్లు తెలిపారు.మోడల్ కాలేజీలో రెగ్యులర్ గా జరిగే తరగతులతో పాటు ఫ్రీ ఆన్లైన్ తరగతులు ప్రతిరోజు ఇంటర్ బోర్డు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు,పార్థసారథి, రమేష్, చంద్రమోహన్, శ్రీదేవి,దుర్గాప్రసాద్, యాకయ్య ,కృష్ణ పాల్గొన్నారు.



## హసన్పర్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం ఎంపీ కడియం కావ్యకి వినతిపత్రం

### బి జె పిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66 డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్.



హసన్పర్తి, జులై 18, మేజర్ న్యూస్ (సూర్య).వరంగల్ ఎంపీ కడియం కావ్యని శుక్రవారం 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బిజెపి ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, హసన్పర్తి రోడ్డు రైల్వే స్టేషన్‌లో నాలుగు ట్రాకులు ఉండగా మూడింటికే ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఉండటం వల్ల ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. నాల్గవ ట్రాక్‌పైనా ఎఫ్ ఓ బి విస్తరించబడితే పెరవెల్లి వెంచర్ ద్వారా బస్సులు, ఆటోలు వెళ్లేందుకు అవకాశం ఉండి, చుట్టుపక్కల 20 గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయం కలుగుతుందని వివరించాం. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ వినతిపత్రం అందజేశారు. రైల్వే బోర్డు సభ్యులు దాసరి రాజు, తాళ్ల శ్యామ్, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, బీజేవైఎం డివిజన్ అధ్యక్షుడు కుంభకర్ సాయి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్వి కళాశాల మండల కమిటీ ఎన్నిక అధ్యక్షుని గా భోగి అభిలాష్



శాయంపేట, జులై 18,మేజర్ న్యూస్ సూర్య : జులై 21న హైదరాబాద్ లో జరగే బిఆర్ఎస్వి శిక్షణ తరగతుల కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆధ్వర్యంలో శాయంపేట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా భోగి అభిలాష్, ప్రధాన కార్యదర్శిగా బండారి సిద్దు, గౌరవాధ్యక్షులుగా పెద్దిరెడ్డి సాయిరాం రెడ్డి, ఉపాధ్యక్షులుగా గడ్డి ఓమేష్, కార్యదర్శిగా రాయిశెట్టి శివకుమార్, మహిళా అధ్యక్షురాలిగా ఎండి సానియా, ప్రధాన కార్యదర్శిగా ఎస్ కే సానియా, ఉపాధ్యక్షులుగా దార హారిక, కార్యవర్గ సభ్యులుగా మార్త నాగచరన్, చల్ల సిద్ధార్థ్,లోకల బోయిన భరత్,బూర వరుణ్, గడ్డబోయిన మహేందర్, బాసని విగ్నేష్,దిండిగాల సాయిచరణ్,తాటికొండ సోమిత్,చింతం అక్షయ,డి అర్చన,ఎస్ నిఖిల తదితరులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటని తెలిపారు. వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించి విద్య పాలన కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కూతాటి రమేష్, బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి,బిఆర్ఎస్వి మండల నాయకులు కోలా లక్ష్మణ్,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రేష్ట ప్రవస్థి జన్మదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు టై బెల్ట్ ఐడి కార్డ్స్ అందజేత





దేవరుప్పుల జూలై 18 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని నీర్మాల హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న శివగారి కిరణ్ కుమార్ -రంగు రజని దంపతుల కుమార్తె శ్రేష్ట ప్రవస్థి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం విద్యార్థులకు టై, బెల్ట్, ఐడి కార్డులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు శివగారి కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ లింగాల ఘన్పూర్, లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్ వారి సహకారంతో విద్యార్థులకు, అంగన్వాడి చిన్నారులకు దాదాపు రూ. 3 వేల విలువ చేసే నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు శివరామకృష్ణ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ తరఫున రానున్న రోజులలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని మాకు ఈ అవకాశం కల్పించిన ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మా కుమార్తె శ్రేష్ట ప్రవస్థి జన్మదినోత్సవం సందర్భంగా ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన లైన్స్ క్లబ్ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపిసి చైర్మన్ బింగి చంద్రకళ అంగన్వాడి టీచర్లు నిర్మల లక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీను నరసింహులు మాధవి అనిత రమ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన గీత కార్మికుడి కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా చేయూత



పాలకుర్తి జూలై 18 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం విస్నూరు గ్రామానికి చెందిన బాలగాని కుమార్ గౌడ్ కుల వృత్తి లో భాగంగా తాటి కల్లు గీస్తూ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడగా అతనికి నడుము భాగం రెండు కాళ్ళు మడమలు విరగి తీవ్ర గాయాలపాలై పూర్తి స్థాయిలో వెన్ను పూస దెబ్బ తినడంతో మంచానికే పరిమితమవగా కుమార్ కుటుంబ పోషణకై బాధిత కుటుంబం పేదరికంలో ఉన్నారని వీరికి సంబంధించిన వివరాలు తెలంగాణ గౌడ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్,గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్, కెజికెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వేంకటమల్లయ్య, గౌడ సంఘాల నాయకుల ద్వారా కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్ట్ సభ్యులు స్థానిక ప్రతినిదులు నాతి గణేష్ , బాల్నే రామచంద్రుడు సహకారంతో బాధితుడు కుమార్ భార్య బాలగాని స్వరూపకు రూ. 20వేల విలువగల కుట్టుమిషన్ ని శుక్రవారం విస్నూరు గ్రామంలో అందజేశారు.ముందుకి వచ్చి సహాయం చేసినందుకు కానా సంస్థని తెలంగాణ గౌడ సంఘం ప్రతినిధులు, గ్రామ గౌడ సంఘం తరపున కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్,గౌడ జన హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలగాని యాకన్న గౌడ్,కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగాని నాగన్న గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కమ్మగాని సుక్క పరమేశ్వర్ , మాటూరి యాకయ్య , బండి కొండయ్య గౌడ్, పేరెట్ల కుమార్, బాలగాని రాజు, బాలగాని రాములు, బాలగాని సత్తయ్య. బాలగానియాకయ్య,బాలగాని రవి, బాలగాని రాజ్ కుమార్, బాలగాని సురేష్, బాలగాని అఖిల్, బాలగాని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై దశలవారి పోరాటం

### యుటిఎఫ్ ఎఫ్ డబ్ల్యూఎఫ్ స్టేట్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ఆకుల శ్రీనివాసరావు



దేవరుప్పుల జూలై 18 మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్రంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై దశలవారీ పోరాటం నిర్వహించాలని సభ్యత్వ నమోదు క్యాంపెన్ లో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడిచినప్పటికీ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కారం కానందున యూపీఎస్సీ (ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ) ఆధ్వర్యంలో మూడు దశలలో పోరాటం చేయబోతున్నామని, మొదటి దశలో మండల స్థాయిలో మండల తహసిల్దార్లకు ఈనెల 23, 24 తేదీలలో వినతి పత్రాలు, జిల్లా స్థాయిలో ఆగస్టు ఒకటో తేదీన జిల్లా కేంద్రంలో ధర్నా అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రస్థాయిలో ఆగస్టు 23వ తేదీన మహాధర్నా నిర్వహించబోతున్నామని చెప్పారు. మండల అధ్యక్షులు జి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కేజీబీవీ, యు ఆర్ ఎస్. మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి మినిమం బేసిక్ పే ఇవ్వాలని, అదేవిధంగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని తదితర సమస్యలపై పోరాటం చేయనున్నమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఫ్ జిల్లా కార్యదర్శులు కందుల శ్రీనివాస్, జి కృష్ణ దేవరుప్పుల మండల బాధ్యులు సురేష్ బాబు, ఇ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు



తొర్రూర్ జులై 18.(సూర్య న్యూస్): మండలంలోని పలు పాఠశాలలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డిటిఎఫ్ సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . మండల అధ్యక్షుడుతిరుమలేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ పాల్గొని సభ్యత్వ నమోదును నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతిశీల ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యాయుల హక్కుల కొరకు ఉపాధ్యాయుల సమస్యల కొరకు నిరంతరం పోరాటాల నిర్వహిస్తుందని అన్నారు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సంఘంలో సభ్యులుగా చేరి సమస్యల పోరాటానికి కృషి చేయాలని కోరారుఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి %దీ%. కృష్ణ, శ్రీనివాసరెడ్డి,, రవీందర్, జిల్లా కౌన్సిలర్ సి హెచ్ దర్గయ్య జిల్లా అధ్యక్షులు ఎన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు







## దేవాదుల కాలువలో నీళ్లు వదలకుంటే సీఎం రేవంత్ ఇంటిముందు ధర్నా చేస్తా

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి జూలై 18 మేజర్ న్యూస్ (సూర్య)వారం రోజుల్లో గా నీళ్లు వదలక పోతే ఈ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు, రైతుల సమస్యలు పరిష్కరించకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నాకు దిగుతమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం దేవరుప్పుల మండలం మాదాపురం నుండి పాలకుర్తి మండలం శాతాపురం వరకు రైతులతో మరియు పార్టీ నాయకులతో కలిసి ఆయన పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ రైతులకు కాలువల ద్వారా చెరువులు,చెక్ డ్యామ్ లు, నింపాలని, వానాకాలంలో వర్షాలు కురవక దేవాదుల కెనాల్ కాలువలో నీళ్లు విడుదల చేయకపోవడంతో రైతులు కష్టాలను తెలుసుకొని వారితో మాట్లాడడం జరిగిందని అన్నారు.కెసిఆర్ పాలనలో రైతుల కుటుంబాల్లో సంతోషాన్ని నింపితే ఈ కాంగ్రెస్ పాలన వారి కుటుంబాల్లో కడుపు మంట నింపుతుందని,నాడు రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ గారు ముందు చూపుతో రైతుబంధు, రైతు బీమా పెడితే దానిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మూలన పడేసింది.కనీసం రైతులకు, సాగునీరు, కరెంటు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది.పంటలకు కనీసం ఎరువులు కూడా అందియ్యలేని స్థితిలో ఉందని అన్నారు.నాడు పాలకుర్తి నియోజకవర్గంలో రైతులు బాగుపడాలని రిజర్వాయర్ల కోసం 370 కోట్లకేటాయించేలా కృషి చేస్తే ఈ ప్రభుత్వం వచ్చాక ఆ పనులు ముందుకు సాగడం లేదు.చెన్నూరు రిజర్వాయర్ 90 శాతం పనులు పూర్తి అయ్యాయి.పాలకుర్తి రిజర్వాయర్ 90 శాతం పనులు పూర్తి అయ్యాయని, ఉప్పుగల్లు రిజర్వాయర్ 0.35 టియంసి సామర్థ్యం

చెన్నూరు రిజర్వాయర్ 0.58 టియంసి సామర్థ్యం పాలకుర్తి రిజర్వాయర్ 0.25 టియంసి సామర్థ్యం తో రిజర్వాయార్లు నిర్మిస్తే పాలకుర్తి నియోజకవర్గంలో 77 వేల 890 ఎకరాలకు సాగునీరు అందుతుంది.గత ప్రభుత్వంలో వ్యవసాయ పనులు ప్రారంభం కి 3నెలల ముందే సమీక్షలు నిర్వహించి నీళ్ళు ,ఎరువుల కొరత లేకుండా చేసేవాళ్ళమని,దేవాదుల , ఎస్సారె ఎస్పి నీళ్ళు ఎందుకు రావటం లేదు.2 ఏండ్లుగా దేవరుప్పుల ,పాలకుర్తి మండలలలో కాలువల్లో చుక్క నీరు లేక రైతులు ఆగం కావటం మీ కండ్లకి కనబడటం లేదాని ఆయన అన్నారు.మార్పు మార్పు అని మోసం చేసిన ఈ ప్రభుత్వ నిరక్ష్యం వల్ల ఇప్పటికే రాష్ట్రంలో 519 మంది రైతుల ఆత్మహత్యలు జరిగాయి.రైతును రాజు చేసి వారి కుటుంబాల్లో సంతోషాన్ని నింపింది కేసీఆర్ అని అన్నారు. ఆ రైతు కుటుంబాల్లో కన్నీళ్లు మిగిల్చింది ఈ రేవంత్ ప్రభుత్వమని ఆయన అన్నారు.వారికి మనో ధైర్యాన్ని నింపడానికి పంటపొలాలను రైతులతో కలిసి పరిశీలించి వారం రోజులలో దేవాదుల కాలువలో నీళ్లు వదలకుంటే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిముందు ధర్నా చేస్తానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ జిసీసీ చైర్మెన్ ధరావత్ గాంధీ నాయక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి,బబ్బూరి శ్రీకాంత్ గౌడ్,దేవరుప్పుల,పాలకుర్తి మండలాల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్,పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు,మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ గూడ దామోదర్, పాలకుర్తి మార్కెట్ చైర్మన్ ముస్కు రాంబాబు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్ రెడ్డి,బానోత్ మహేందర్ నాయక్,లాకావత్ వెంకట్ నాయక్, దొంతమల్ల గణేష్, పాము శ్రీనివాస్,గర్వందుల మల్లేష్,మండల నాయకులు,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,యువజన నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

**బలవంతుల రాజును పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలిపి ఆర్థిక సహాయం చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.. పెసరు, డా.. సిరంగి**



ఆత్మకూరు జూలై 18, మేజర్ న్యూస్ (సూర్య): ఈ రోజు ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికీ చెందిన బిజెపి మాజీ మండల అధ్యక్షులు బలవంతుల రాజు తండ్రి బలవంతుల సదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా..పెసరు విజయచందర్ రెడ్డి , డా.సిరంగి సంతోష్ కుమార్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ , గురిజాల శ్రీరాంరెడ్డి ,కూతురు రాజు ,పరకాల మండల అధ్యక్షులు గాజుల నిరంజన్ ,దామెర అధ్యక్షులు రాజ్ కుమార్, సంగెం మండల అధ్యక్షులు చంద్రమౌళి ,జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు ,మాజి మండల అధ్యక్షులు ఇర్నాడ్ల సదానందం, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి ,మండల ప్రధాన కార్యదర్శులు బయ్య పైడి ,రవ్వ శివప్రసాద్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పూజారి రవి, పిసాల సాంబయ్య, మాజి ఎంపీటీసీ మనగాని శంకర్ ,మండల కార్యదర్శి వజ్ర రవికుమార్ ,బూత్ అధ్యక్షులు యాద కుమార్ ,పోగుల యాదగిరి ఇలాసరపు రత్నాకర్, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**దయన్న పాదయాత్రకు బిఆర్ఎస్ మండల నాయకుల మద్దతు**



పెద్దవంగర, జులై 18, (సూర్య న్యూస్)పాలకుర్తి నియోజకవర్గంలో కాలువల ద్వారా నీళ్లు రాక రైతుల పంటలు ఎండిపోతున్న దృశ్యాలను చూసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్రకు మద్దతు తెలపడానికి పెద్దవంగర మండలంలోని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మద్దతు తెలుపుతూ హాజరయ్యారు. ఈ పాదయాత్ర జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం మాధవురం నుండి మొదలైన పాదయాత్ర రైతుల పక్షాన దయన్న పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు మేము సైతం రైతుల పక్షమే అంటూ దయన్నతో కలిపి పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల నాయకులు, బూతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ ఫార్మసీలో దొంగల బీభత్సం




నర్సంపేట జులై 18 మేజర్ (న్యూస్) సూర్యవరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో శుక్రవారం తెల్లవారుజామున దొంగలు బీభత్సం సృష్టించారు. వరంగల్ రోడ్ లో గల నిమ్స్ ఫార్మసీ షాప్ షెట్టర్ తాళాలును ఇనుప రాడ్ తో పగులగొట్టి షాప్ కౌంటర్ లోని 35 వేల రూపాయలు ఎత్తుకెళ్లినట్టు షాప్ యజమాని చిట్ట గురు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**గూడూరు మండలంలో బీజేపీ,బిఆర్ఎస్ నుండి భారీ చేరికలు...**

మహబూబాబాద్ జులై 18 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో గూడూరు మండలంలోని ఉమ్మడి గుండెంగ గ్రామానికి చెందిన బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,యువకులు చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 18 నెలలో కాలంలోనే చేపట్టిన ప్రజా పాలన, సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై బీజేపీ పార్టీ,టీఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా చేరుతున్న సందర్భంగా వారిని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి లు కాంగ్రెస్ పార్టి కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదుల్లో గోడ గడియారాల ఏర్పాటు

భీమదేవరపల్లి, జూలై 18(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం గోడ గడియారాలను ఏర్పాటు చేశారు. ఎంఈఓ సునీత రాణి సూచన మేరకు అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రామానుజ స్వామి సహకారంతో గోడ గడియారాలను అమర్చారు. గడియారాల ఏర్పాటు వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, సమయం పట్ల విలువ పెరుగుతుందని ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి పేర్కొన్నారు. పాఠశాలకు గడియారాలను అందించిన రామానుజ స్వామిని హెచ్ఎం ప్రభావతి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# ఎస్ ఆర్ కె పాఠశాలలో బోనాల వేడుకలు

భీమదేవరపల్లి, జూలై 18(మేజర్ న్యూస్ సూర్య):భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని ఎస్ ఆర్ కె పాఠశాలలో బోనాల పండుగను పురస్కరించుకుని శుక్రవారం ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలు ఎత్తి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంప్రదాయ పాటలకు నాట్యాలు, డాన్సులు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ఆవరణ ఉత్సాహంతో నిండిపోయింది. విద్యార్థుల ప్రతిభను మెచ్చిన పాఠశాల ప్రిన్సిపాల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ.."ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో తెలంగాణ తల్లి పట్ల గౌరవాన్ని పెంపొందిస్తుందన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను తరాల తరబడి అందించేందుకు ఇది మంచి వేదిక" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయ బృందం కవిత, సంధ్యారాణి, ప్రవళిక, రుచిత, సైనిక, అశ్విని,




జ్యోతి, రామకృష్ణ, అపర్ణ, సోనియా, విద్యార్థులు పాల్గొన్నారు.